# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 183 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 11 - జూలై- 2025


## మేడిగడ్డకు భారీ వరద



## కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి.. తేల్చుకుందాం

- మహిళలకు ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్
- కంట్రోల్ సెంటర్‌లో చర్చిద్దామన్న కవిత
- ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని తీవ్ర విమర్శ
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న రైల్ రోకోకు పిలుపు
- భద్రాచలం ఐదు గ్రామాల సమస్యపై మంత్రి తుమ్మల చొరవ చూపాలని సూచన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, మిగతా..2లో

## మలేసియా మాజీ ప్రధాని మహతీర్ కు 100 ఏళ్లు...

- వందేళ్లు పూర్తి చేసుకున్న మలేషియా మాజీ ప్రధాని మహతీర్ మహమ్మద్
- తన ఆరోగ్య రహస్యాలను పంచుకున్న వైనం
- శరీరానికి, మెదడుకు ఎప్పుడూ పని చెబుతూ ఉండాలన్న మహతీర్
- మితంగా తినడం, చురుకుగా ఉండటమే కీలకమని వెల్లడి
- పదవీ విరమణ తర్వాత కూడా లక్ష్యంతో జీవించాలని సూచన
- ఒత్తిడిని జయించడం, నిరంతరం నేర్చుకోవడం కూడా ముఖ్యమేనని వ్యాఖ్య



వందేళ్ల వయసులోనూ పూర్తి ఆరోగ్యంతో, స్పష్టమైన ఆలోచనలతో, చురుకుదనంతో కనిపించడం అరుదైన విషయం. మలేషియాను ఎక్కువ కాలం పాలించిన మాజీ ప్రధాని డాక్టర్ మహతీర్ మహమ్మద్ మిగతా..2లో

## సర్పంచ్ ఎన్నికలపై ఉత్కంఠ..

# కేబినెట్ భేటీలో కీలక చర్చ

- 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 18 కేబినెట్ సమావేశాలు
- భేటీలో గతంలో జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు,
- ముఖ్యంగా లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం.
- వచ్చే సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని గత నెల 25న ఆదేశించింది.



హైదరాబాద్ : తెలంగాణ కేబినెట్ భేటీ కొనసాగుతున్నది. ఇవాళ మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం కొనసాగుతున్నది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 18 కేబినెట్ సమావేశాలు జరగగా ఇవాళ 19వ సారి కేబినెట్ సమావేశమైంది. ఇవాళ్టి భేటీలో గతంలో జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్షతో పాటు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దూకుడు పెంచిన ఎక్సైజ్ అధికారులు..**

**వరుసగా కల్లు దుకాణాల లైసెన్సులు సీజ్**

**రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసే ప్లాన్!**

స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని మిగతా..2లో

## కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై

# కేటీఆర్ తీవ్ర విమర్శలు

- కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన
- ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్పష్టీకరణ



కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టమైన డిమాండ్లు చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సామాజిక మాధ్యమ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్తీ కల్లు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. మిగతా..2లో

## నిరుపేద కుటుంబానికి హోంమంత్రి అనిత అండ



- 2012లో జరిగిన రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది.
- ఈక్రమంలో వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నాడు బాబ్జి.

అనకాపల్లి జిల్లా, జులై 10: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి - బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు మిగతా..2లో

# పాఠశాలల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగస్వాములు కావాలి!

- పోటీప్రపంచాన్ని తట్టుకునేలా పాఠ్యాంశాల్లో సమూల మార్పులు
- నైపుణ్యాల పెంపుదలకు లీప్ పేరుతో ఎపి మోడల్ స్కూలు ఎడ్యుకేషన్
- విలువలతో కూడిన విద్యకోసం చాగంటి కోటేశ్వరరావు ద్వారా పుస్తకాలు
- 2.3 కోట్లమంది భాగస్వాములైన ఈ మెగా పిటిఎం చరిత్రలో రికార్డు
- కొత్తచెరువు మెగా పిటిఎం కార్యక్రమంలో విద్య, ఐటిశాఖల మంత్రి లోకేష్



మిగతాది 2లో

పుట్టపర్తి: ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లాపరిషత్ హైస్కూలులో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి విజయం వెనక ఒక టీచర్ ఉంటారు. బ్లాక్ బోర్డ్ మీద చాక్ పీస్ తో అక్షరాలు రాసి ఛాంపియన్స్ ని తయారు చేస్తారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో చదువుతో పాటు జీవిత పాఠాలు నేర్పుతారు. స్టూడెంట్ ర్యాంక్ కొడితే టీచర్ కి ఆనందం, స్టూడెంట్ కి ఉద్యోగం వస్తే టీచర్ కి పండగ. అందుకే మనం ఎంత ఎత్తుకి ఎదిగిన మనకి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను, మనం చదువుకున్న స్కూల్ ని జీవితాంతం మర్చిపోకూడదు. కొత్తచెరువు గ్రామానికి ఓ ప్రత్యేక ఉంది. జిల్లానే కాదు మన గ్రామానికి ప్రత్యేకత ఉంది. ఎన్టీఆర్ ను బర్తరఫ్ చేస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి ఇద్దరు పోరాడి ప్రాణాలు కోల్పోయారు.

**త్వరలోనే కొత్త టీచర్ల నియామకం**

నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడేలా కెజి నుంచి పిజివరకు పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నాం. గతంలో కేవలం 1200 మాత్రమే వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలు ఉండగా, ఇప్పుడు తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా 9,600 మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటుచేశాం. బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొందించాం. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లలో ?10 వేల కోట్లు జమచేశాం. సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యాలను పెంచడమే లక్ష్యంగా చేసుకుని మేము (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్ర మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టాం. దేశంలోనే అతిపెద్ద నియామకాలలో ఒకటైన మెగా ని విజయవంతంగా నిర్వహించాం, ఆగస్టు నెలాఖరులోగా 16,347మందికి నియామక ఉత్తర్వులు అందజేయ బోతున్నాం.

**పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య**

పేదరికం నుండి బయటకు మిగతా..2లో

## కోటి మొక్కలపై పవన్ కల్యాణ్ సవాల్

# స్వీకరిస్తున్నానన్న లోకేశ్

- విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామన్న లోకేశ్
- శ్రీసత్యసాయి జిల్లాలో మెగా పీటీఎం 2.0లో పాల్గొన్న లోకేశ్




అమరావతి : విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటుతామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని వెల్లడించారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని పవన్ కల్యాణ్ సవాల్ విసిరారని గుర్తు చేశారు. పవన్ సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామని లోకేశ్ స్పష్టం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం, టీచర్లు కలిసి విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని వెల్లడించారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మారుస్తామన్నారు. మిగతా..2లో

## తుది దశకు ఇండియా-యూఎస్? ట్రేడ్ డీల్

## వచ్చే వారమే వాషింగ్టన్‌కు భారత బృందం

- వాణిజ్య ఒప్పందంపై భారత్
- అమెరికా చర్చల్లో పురోగతి- తుది దశకు చర్చలు
- వచ్చే వారమే వాషింగ్టన్‌కు భారత బృందం?
- ఏకాభిప్రాయం కుదిరే అంశాలపై మధ్యంతర ఒప్పందం కుదిరే ఛాన్స్



అమరావతి : వాణిజ్య ఒప్పందంపై భారత్ - అమెరికా చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటివరకు ఇరుదేశాల ప్రతినిధుల మధ్య ప్రత్యక్షంగా, వర్చువల్‌గా పలు విడతల్లో చర్చలు జరగగా, త్వరలోనే వాషింగ్టన్ డీసీ వేదికగా మరోసారి ప్రత్యక్ష చర్చలు జరగనున్నాయి. ముఖాముఖిగా జరగనున్న ఈ చర్చల కోసం భారత వాణిజ్యశాఖ బృందం అమెరికాకు బయలుదేరి వెళ్లనుంది. అయితే ఎప్పుడు బయలుదేరి వెళ్తారనే దానిపై ఇంకా అధికారికంగా స్పష్టత రాలేదు. మిగతా..2లో

## మలేసియా మాజీ ప్రధాని మహతీర్ కు 100 ఏళ్లు...

నేడు (జులై 10) 100వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ వయసులో కూడా ఆయనలోని జ్ఞాపకశక్తి, వాక్పటిమ ఏమాత్రం తగ్గలేదు. తన సుదీర్ఘ, ఆరోగ్యవంతమైన జీవితం వెనుక ఎలాంటి మాయాజాలం లేదని, కేవలం క్రమశిక్షణతో కూడిన జీవనశైలే కారణమని ఆయన వెల్లడించారు. 'ది స్ట్రెయిట్స్ టైమ్స్'కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహతీర్ మహమ్మద్ తన ఆరోగ్య సూత్రాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన విషయాలు ఎంతో ఆచరణీయంగా ఉన్నాయి. "శరీరాన్ని ఎప్పుడూ చురుకుగా ఉంచాలి. ఖాళీగా కూర్చోవడం ఆరోగ్యానికి హానికరం" అని ఆయన తెలిపారు. దీనికోసం జిమ్‌లలో కఠినమైన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని, రోజూవారీ పనుల్లో చురుకుగా ఉండటం, నడవడం వంటివి చేస్తే సరిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శరీరంతో పాటు మెదడుకు కూడా పదును పెట్టడం చాలా ముఖ్యమని మహతీర్ వివరించారు. "మీరు మెదడును ఉపయోగించకపోతే, అది క్రమంగా క్షీణిస్తుంది, విషయాలు మరచిపోవడం మొదలవుతుంది. అందుకే నేను నిరంతరం చదువుతాను, రాస్తాను, ఇతరులతో మాట్లాడతాను, ఉపన్యాసాలు ఇస్తాను" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల నుంచి తప్పుకున్నాక కూడా ఆయన ప్రజా జీవితానికి దూరం కాలేదు. నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమవ్వడమే ఆయన మానసిక ఆరోగ్యానికి కారణం. ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడుతూ, మితంగా తినడమే తన సూత్రమని మహతీర్ చెప్పారు. ధూమపానం, మద్యపానం వంటి దురలవాట్లకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉన్నారు. విపరీతమైన డైటింగ్ పద్ధతులను పాటించకుండా, సమతుల్యమైన, సాదాసీదా భోజనాన్ని ఇష్టపడతారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని ప్రశాంతంగా ఎదుర్కోవడం కూడా తన ఆరోగ్యానికి దోహదపడిందని ఆయన పరోక్షంగా తెలిపారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన, జిజ్ఞాస తనను మానసికంగా దృఢంగా ఉంచుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి.. తేల్చుకుందాం

మహిళలందరితో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదేపదే కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని కోరడాన్ని ప్రస్తావిస్తూ, తాము చర్చకు సిద్ధమంటూ ప్రతి సవాల్ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి? పింఛన్ల పెంపు సంగతేమిటి? ఈ అంశాలపై చర్చించేందుకు మేం సిద్ధం. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి, తేల్చుకుందాం" అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని, ఆయన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా 'రైల్ రోకో' నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీల సమస్యను ప్రస్తావించిన కవిత, వాటిని తెలంగాణలో విలీనం చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని కోరారు. పురుషోత్తపట్నంలో భద్రాచలం ఆలయ భూముల పరిశీలనకు వెళ్లిన ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడని ఆమె వ్యాఖ్యానించారు.

## కోటి మొక్కలపై పవన్ కల్యాణ్ సవాల్
## – స్వీకరిస్తున్నానన్న లోకేశ్?

అందుకే తల్లికి వందనం పథకం : ప్రతి విజయం వెనుక ఒక గురువు ఉంటారని మంత్రి లోకేశ్ తెలిపారు. మన ఎదుగుదలను కోరుకునేది, తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది గురువన్నారు. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ, అందుకే తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం పథకాన్ని తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారని వెల్లడించారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారని మండిపడ్డారు. పాఠశాలల్లో రాజకీయాలకు ఎక్కడు తావు లేదన్నారు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోందని వెల్లడించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. "పరీక్షల్లో ఒక్క మార్కు తగ్గిందని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే మళ్లీ కష్టపడి గెలుద్దాం. మన గెలుపును తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వాలి. నేను విద్యాశాఖను తీసుకుంటే చాలా మంది ఫోన్ చేశారు. కష్టమైన విద్యాశాఖ ఎందుకు అవసరమా అన్నారు. కష్టపడడమంటే నాకు ఇష్టమని చెప్పా. మెగా డీఎస్సీని నిర్వహించాం. కొత్త ఉపాధ్యాయులను ఆగస్టులో పాఠశాలలకు పంపిస్తాం. మహిళలను కించపరిచే పదాలు ఇంట్లో వాడకూడదు. మార్పు మన ఇంటి నుంచి మొదలవ్వాలి. మహిళలు ఇంటి పనులు చేస్తున్నట్లు పాఠశాల పుస్తకాల్లో ఉండేవి, నేను మంత్రిని అయ్యాక వాటిని తొలగించాం. స్త్రీ, పురుషులు ఇద్దరు ఇంటి పనులు చేస్తున్న ఫొటోలు పుస్తకాల్లో పెట్టాం.

### సర్పంచ్ ఎన్నికలపై ఉత్కంఠ..
## కేబినెట్ భేటీలో కీలక చర్చ

గత నెల 25న ఆదేశించింది. ఈ మేరకు రిజర్వేషన్ల ఖరారు కోసం ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన 30 రోజుల గడువులో సగం రోజులు పూర్తయ్యాయి. మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అంశంలో ఎలా ముందుకు వెళ్దాం? న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకునే విషయంలో మంత్రి మండలి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటం వల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డి) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే జీవో జారీ చేసి పెంచిన రిజర్వేషన్లు అమలు చేయవచ్చనే వాదన తెరపైకి వచ్చింది. ఈ ఆర్టికల్ ఆధారంగా ప్రభుత్వం ముందుకు వెళ్లాలనే డిమాండ్లు సైతం వినిపిస్తున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయం తీసుకోకపోతే పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్ల కల్పించే ఆలోచన సైతం అధికార పార్టీ చేస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడికి ఏదైనా ప్లాన్ చేస్తున్నదా? లేక జీవో ఇచ్చి ఎన్నికలు నిర్వహించబోతున్నదా..? ఇదేది కాదని పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పించనున్నదా..? అనేది ఉత్కంఠగా మారింది. ఈ విషయంలో మంత్రిమండలి ఎలాంటి డెసిషన్ తీసుకోనున్నది మరికాసేపట్లో స్పష్టం కానుంది.

### కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై
## కేటీఆర్ తీవ్ర విమర్శలు

భవిష్యత్తులో ఇలాంటి విషాదకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. "ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ బుల్డోజర్" అంటూ ప్రస్తుత పాలనను అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికొదిలేసి, ప్రజలు అడగని బుల్డోజర్ పాలనను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. పేదలకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహానగరం నుంచి మారుమూల పల్లెల వరకు బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, తెలంగాణ ప్రజలు మేల్కోవాలని "జాగో తెలంగాణ జాగో" అంటూ పిలుపునిచ్చారు.

### నిరుపేద కుటుంబానికి
## హోంమంత్రి అనిత అండ



పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వర్గాలు ముందుకు వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హోంమంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు హోం మంత్రి. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు.యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను కొనిచ్చారు మంత్రి. అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హోంమంత్రి భుజాన వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు. 2012లో జరిగిన రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. ఈక్రమంలో వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నాడు బాబ్జి. బాబ్జి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ దీనస్థితి విని మంత్రి చలించిపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన మహాయజ్ఞం 'జీరో పావర్టీ – %పూ%4 –మార్గదర్శి – బంగారు కుటుంబం' ద్వారా బాబ్జి కుటుంబానికి హోంమంత్రి అండగా నిలిచారు. తమకు అండగా నిలబడి, ఆర్థిక సాయం అందించిన హోంమంత్రి అనితకు బాబ్జి – లక్ష్మి దంపతులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# పాఠశాలల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగస్వాములు కావాలి!

మొదటి పేజి తరువాయి

తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని మేము బలంగా నమ్ముతున్నాం. జ్ఞానం అంతిమ లక్ష్యం స్వేచ్ఛ... సంస్కృతి అంతిమ లక్ష్యం పరిపూర్ణత... జ్ఞానం అంతిమ లక్ష్యం ప్రేమ... విద్య అంతిమ లక్ష్యం శీలం...ఇది చెప్పింది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గారు. గురుపౌర్ణమి రోజు భగవాన్ శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న ఈ మెగా %ూవీ% కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా జీవితంలో మరిచిపోలేని రోజు ఇది. ఏపి విద్యారంగ చరిత్రలోనే సరికొత్త రికార్డు మన మెగా పిటిఎం 2.0. నేను చదువుకునే రోజుల్లో మా స్కూలులో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగేది. కానీ మా నాన్న బిజీగా ఉండటం వల్ల ఎప్పుడు హాజరయ్యేవారు కాదు. ఎప్పుడూ మా అమ్మే వచ్చేవారు. ఇప్పుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగితే వెళ్లడానికి నాకు కుదరడం లేదు, బ్రాహ్మణి వెళుతుంది. కానీ ఈ రోజు మా నాన్న గారు, నేను ఇద్దరం లక్షల మంది పిల్లలు హాజరైన మెగా పిటిఎం 2.0కి వచ్చాం.

### నాణ్యమైన విద్య అందిస్తున్నాం

మాతృ దేవో భవ... అమ్మ అంటే రెండు అక్షరాలు కాదు... కనిపించే దేవత. అమ్మ అంటే ధైర్యం. మనకి నడక నేర్పేది అమ్మ, మనకి బాధ్యత నేర్పేది అమ్మ. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసింది అమ్మ. ఇక్కడ ఉన్న తల్లులు అందరికి వందనం. అందుకే ముఖ్యమంత్రి గారు కేవలం డబ్బులు ఇవ్వడం కాదు, గౌరవం నిలపాలని చెప్పారు. అమ్మను గుండెల్లో పెట్టుకొని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనే ఉంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వవిద్యను తయారుచేయాలని చెప్పారు. అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చాం. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు, నాణ్యమైన విద్య అందిస్తున్నాం. చిన్నారులను బాయిలర్ కోళ్లలా కాకుండా వారి సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా అన్నీ నేర్పిస్తున్నాం. పది, ఇంటర్ ఫలితాల్లో మనవాళ్లు అద్భుతమైన ప్రతిభచాటారు, వారికి షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు కూడా ఇచ్చాం.

### రాజకీయాలకు అతీతంగా విద్య!

ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదు. రాజకీయాలు గేటుబయటే, పాఠశాలలో అడుగుపెట్టడానికి లేదు. విద్యావ్యవస్థలో రాజకీయాలు వద్దు... ఫలితాలపై మాత్రమే దృష్టి పెట్టాలన్నది మా విధానం. గతంలో మాదిరి పార్టీ రంగులు, మా ఫోటోలు విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలు, వస్తువులపై ఎక్కడ కనిపించవు. స్కూల్స్ లో విద్యకు సంబంధించిన కార్యక్రమలు తప్ప ఏ ఇతర కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఒకే రోజు మెగా పిటిఎం నిర్వహించడం ఒక రికార్డు. 2.30 కోట్ల మంది పాల్గొనే అతి పెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ గా రికార్డ్ సృష్టించబోతోంది. ఉపాధ్యాయులు, తల్లి-దండ్రులు, విద్యార్థులను అనుసంధానం చేయడమే ఈ మెగా పిటిఎం లక్ష్యం. మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉంది, దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారు, పిల్లలను ప్రయోజకులుగా మార్చే బాధ్యత తీసుకుంటా.



తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి

ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లి-దండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హోంవర్క్ చేసారా,లేదా అనేది గమనించాలి. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్నాం. ఈ కార్యక్రమములో తల్లి-దండ్రుల నుండి అభిప్రాయాన్ని తీసుకుంటాం. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీజీ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరుతో ఒక మొక్క నాటాలని) పిలుపునిచ్చారు, నాకు అన్న సమానమైన పవనన్న కోటిమొక్కలు నాటాలని సవాల్ విసిరారు. ఆయన సవాలు నేను స్వీకరిస్తున్నా. ఒక విద్యాశాఖ ద్వారానే కోటిమొక్కలు నాటే బాధ్యత స్వీకరిస్తాం. గ్రీన్ పాస్ పోర్టులో మూడేళ్లపాటు మొక్క పరిరక్షణ వివరాలు పొందుపరుస్తాం. బాధ్యత పెంచేందుకే పిల్లలకు గ్రీన్ పాస్ పోర్టులు ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్నాం.

### కష్టమైన మార్గాన్నే ఎంచుకోండి

జీవితంలో ఎల్లప్పుడూ కష్టతరమైన మార్గాన్నే ఎంచుకోండి. చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనకు ముందుకు సాగాలి. ఒక సబ్జెక్టులో ఫెయిలయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలి కానీ, అధైర్యపడకూడదు. నాకు విద్యాశాఖ కేటాయిస్తున్నారనే వార్త రాగానే చాలా మంది శ్రేయోభిలాషులు ఫోన్ చేసి, ఆశాఖ తీసుకోవద్దని సలహా ఇచ్చారు. రోజూ తలనొప్పులతో కూడిన సంక్లిష్టమైన డిపార్ట్‌మెంట్ అని చెప్పారు. కానీ నేను ఎప్పుడూ సవాళ్లను ఇష్టపడతాను. నేను తొలిసారి పోటీకి ఎంచుకున్న మంగళగిరిలో టీడీపీ అంతకుముందు 37 సంవత్సరాలుగా గెలవలేదు. మొదటి ప్రయత్నంలో నేను ఓడిపోయాను, అయినప్పటికీ నేను అయిదేళ్లు ప్రజలకు సేవచేస్తూనే ఉన్నాను. ఫలితంగా గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నేను రాష్ట్రంలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచాను. విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలు తెచ్చాం.

### విద్యాశాఖను సవాలుగా స్వీకరించా!

ఇప్పుడు విద్యాశాఖ నా ముందున్న పెద్ద సవాలు. గత ఏడాది కాలంగా నేను ఈ శాఖలో నెలకొన్న ప్రాథమిక అంశాలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాను. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన గణాంకాలు కూడా సరిగాలేవు. విద్యా మంత్రిగా నా ప్రయాణం అక్కడ నుంచే ప్రారంభమైంది. కెజి నుంచి పిజివరకు విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గతంలో చిక్కీల నుండి గుడ్లు, యూనిఫాంలు, పాఠశాల గోడల వరకు ప్రతిదీ రాజకీయ పార్టీ రంగులు, నాయకుల ఫోటోలతో నిండి ఉండేది. ఇప్పుడు మేము భారతీయ విద్యకు నిజమైన చిహ్నం అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరు మీద అధిక-నాణ్యత గల విద్యా కిట్‌లను అందిస్తున్నాము. గతంలో చిక్కీలు, గుడ్లు, మధ్యాహ్నభోజనంలో నాణ్యత లేదు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. గత పిటిఎం సందర్భంగా సిఎం సన్నబియ్యంతో భోజనం పెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆయన సూచనమేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్‌ను అభినందిస్తున్నాను.

### మహిళలను గౌరవించేలా పాఠాలు

మొదటిసారిగా విలువ ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని సలహాదారుగా నియమించాం. కాలం మారింది, విలువలు పడిపోయయి, విలువలతో కూడిన విద్య అందించాలని చంద్రబాబు చెప్పారు. చాగంటి కోటేశ్వరరావును కేబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. ఎటువంటి సౌకర్యాలు అవసరం లేదని చెప్పారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో ప్రత్యేకంగా పుస్తకాలు తయారుచేసి అందిస్తున్నాం. సమాజంలో ఇప్పటికీ మహిళలపై దాడులు జరుగుతున్నాయి. మార్పు ఇంటినుంచే మొదలు కావాలి. గాజులు తొడుక్కువా, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలు వాడకూడదు. 1,2 తరగతుల టెక్స్ట్ బుక్ లో ఇంటిపనుల బొమ్మలను చెరోసగం ఉండేలా చర్యలు తీసుకున్నాం. మార్పు మన మనసు నుంచి, మన ఇంటినుంచి రావాలి. పాఠశాలల్లో విలువలను బోధించడానికి ఆయన ద్వారా ప్రత్యేక పుస్తకాలు, వీడియోలను అభివృద్ధి చేసి అందిస్తున్నాం. తరగతి గది స్థాయి నుండే మహిళల పట్ల గౌరవం పెంపొందించే పాఠ్యాంశాలను పొందుపర్చాం. పాఠశాలల్లో యోగా,క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. ప్రధాని నేతృత్వంలో ఒకేసారి 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి నిర్వహించి రికార్డు సృష్టించాం. టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తెచ్చి 67,732 మంది ఉపాధ్యాయ బదిలీలు, 4,477 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాం.

### విసిలుగా విద్యావేత్తల నియామకం

గత వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని మేం తిరిగి ఇస్తున్నాం. లక్ష మంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు %చీజుజు, జీజుజు% శిక్షణను అందిస్తున్నాం. విశ్వవిద్యాలయాలకు విసిలుగా రాజకీయాలకు సంబంధంలేని ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన విద్యావేత్తలను నియమిస్తున్నాం. ప్రాజెక్ట్ అక్షర ఆంధ్ర ద్వారా రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యతకు కృషిచేస్తున్నాం. సినిమా ప్రారంభానికి ముందు ముఖేష్ యాడ్ వస్తుంది, డ్రగ్స్ వల్ల అంతకంటే దారుణమైన పరిస్థితి వస్తుంది. చిత్తూరు జిల్లాలో ఓ తల్లి ఆవేదనను యువగళం సందర్భంగా నేరుగా చూశాను. ఆరోజే డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించాలని నిర్ణయించుకున్నా. ఒక్క సెకను పొరపాటు చేస్తే తల్లిదండ్రులు ఇబ్బంది పడతారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చేతన్, ఎంపి బికె పార్థసారధి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్య రద్దు తప్పదా?

తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టేందుకు ముందడుగు వేసింది. ప్రస్తుతం పదో తరగతి వరకు ఉన్న హైస్కూల్ విద్యను 12వ తరగతి వరకు పొడిగించి, ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థను రద్దు చేసే ప్రతిపాదనపై చర్చ జరుగుతోంది. ఈ ప్రతిపాదన లక్ష్యం విద్యార్థుల డ్రాపౌట్ రేటును తగ్గించడం, అందరికీ నాణ్యమైన విద్య అందించడం.

### గురువులపై దాడులు హేయమైన చర్య

ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం విద్యార్థులకు, విద్యార్థి సంఘాలకు, ఉపాధ్యాయులకు, జూనియర్ కాలేజీ లెక్చరర్లకు, విద్యావేత్తలల్లో విభిన్న అభిప్రాయాలను రేకెత్తించింది. అయితే ప్రభుత్వం తలపెట్టదలచిన ఈ మార్పు విజయవంతం కావాలంటే, మౌలిక సదుపాయాలు, శిక్షణ, సమగ్ర ప్రణాళిక చాలా అవసరం.

### ఆదివాసీల తొలి పండగ ఆగాడి

### ప్రతిపాదన అసలు లక్ష్యం

తెలంగాణలో పదో తరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లో చేరే విద్యార్థుల సంఖ్య 85 శాతం మాత్రమే ఉండటం, 15 శాతానికి డ్రాపౌట్ రేటు ఉండటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే విద్యా వ్యవస్థ కొనసాగడం వల్ల డ్రాపౌట్ రేటు తక్కువగా ఉందని అధికారులు నివేదించారు. ఈ నేపథ్యంలో, హైస్కూల్ విద్యను 12వ తరగతి వరకు పొడిగించడం ద్వారా విద్యార్థులు సజావుగా విద్యను కొనసాగించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా, ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ స్థాయి విద్యను పూర్తి చేసేలా చూడాలని సీఎం ఆదేశించారు.

నానో యూరియాపై ప్రచారం కల్పించండి!

విద్యార్థుల అభిప్రాయం ఏమిటంటే..?

విద్యార్థులు ఈ ప్రతిపాదనను రెండు విధాలుగా చూస్తున్నారు. ఒకవైపు, హైస్కూల్ విద్యను 12వ తరగతి వరకు పొడిగించడం వల్ల విద్యాసంస్థల మార్పు అవసరం తగ్గుతుందని, ఒకే పాఠశాలలో విద్య కొనసాగిస్తే ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే జూనియర్ కాలేజీలు తక్కువగా ఉండే ప్రాంతాల్లో విద్య కొనసాగించడం కష్టంగా ఉంటుంది. అయితే, మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యలోని విశేషమైన కోర్సులు (ఎంపీసీ, బైపీసీ, సీఈసీ) హైస్కూల్ వ్యవస్థలో అందుబాటులో ఉంటాయా? అనే సందేహం విద్యార్థుల్లో ఉంది. ఇంటర్మీడియట్ విద్య రద్దు కావడం వల్ల ఉన్నత విద్యకు సిద్ధం చేసే ప్రత్యేక శిక్షణ తగ్గిపోతుందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏమరుపాటుగా ఉంటే.. ఫోనే మనల్ని ముంచేస్తుంది!

ప్రమాదంలో ఈ ఉద్యోగులు..

హైస్కూల్ ఉపాధ్యాయులు ఈ మార్పును స్వాగతిస్తున్నారు. ఎందుకంటే ఇది వారి బాధ్యతలను విస్తరిస్తుంది. పైగా పాఠశాలలకు ఎక్కువ నిధులు, సౌకర్యాలు అందే అవకాశం ఉంది. అయితే, జూనియర్ కాలేజీ లెక్చరర్లు ఈ సంస్కరణ వల్ల తమ ఉద్యోగ భద్రతపై ప్రభావం పడవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్య రద్దయితే, జూనియర్ కాలేజీలు మూత పడే ప్రమాదం ఉంది. దీనివల్ల వేలాది లెక్చరర్ల ఉద్యోగాలు ప్రమాదంలో పడవచ్చు. పైగా హై స్కూల్ ఉపాధ్యాయులకు 11వ, 12వ తరగతుల స్థాయిలో బోధనకు అవసరమైన శిక్షణ లేనట్లయితే, విద్య నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని కొందరు లెక్చరర్లు హెచ్చరిస్తున్నారు.

విద్యావేత్తల దృష్టికోణం..

ఇతర రాష్ట్రాల్లో (ఉదాహరణకు, కర్ణాటక, హర్యానా) 12వ తరగతి వరకు హైస్కూల్ విద్య విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, తెలంగాణలో ఈ విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల శిక్షణ, పాఠ్యాంశాల సంస్కరణ అవసరమని విద్యావేత్తలు నొక్కి చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు ల్యాబ్‌లు, కంప్యూటర్లు, మరియు ఇతర సౌకర్యాల కొరతతో సతమతమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఈ సంస్కరణలు అమలు చేస్తే,

# తుది దశకు ఇండియా-యూఎస్? ట్రేడ్ డీల్?

మొదటి పేజి తరువాయి

వచ్చే వారమే భారత వాణిజ్యశాఖ బృందం వాషింగ్టన్‌కు బయలుదేరే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎప్పటిలోగా ఇరుదేశాల మధ్య డీల్ కుదురుతుందనేది ఇప్పుడే చెప్పడం కష్టమని వారు అంటున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాల్లో దీన్ని కీలక మలుపుగా అభివర్ణిస్తున్నారు.

### తొలివిడతగా మధ్యంతర ఒప్పందం కుదిరే ఛాన్స్

వాషింగ్టన్‌లో జరిగే చర్చల్లో ఇరుదేశాల ప్రతిపాదనలు, అభ్యంతరాలు ప్రస్తావనకు రానున్నాయి. ప్రత్యేకించి వ్యవసాయ ఉత్పత్తులు, ఆటోమొబైల్స్ వంటి వాటిపై విధించే సుంకాల విషయంలో భారత్, అమెరికా మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సి ఉంది. అమెరికాతో పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికే తాము ప్రయత్నిస్తున్నామని, ఒకవేళ అది సాధ్యపడకుంటే కొన్ని అంశాలపై ఏకాభిప్రాయంతో మధ్యంతర/తొలి విడత ఒప్పందాన్ని కుదుర్చుకుంటామని, తదుపరిగా మిగతా అంశాలపై చర్చలను కొనసాగిస్తామని భారత అధికార వర్గాలు అంటున్నాయి. ఇంతకుముందు జూన్ 26 నుంచి జులై 2 వరకు ప్రధాన సంధానకర్త రాజేశ్ అగర్వాల్ సారథ్యంలోని భారత వాణిజ్యశాఖ బృందం వాషింగ్టన్ వేదికగా అమెరికా ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం భారత వాణిజ్యశాఖ బృందం దిల్లీకి తిరిగొచ్చింది. భారత వాణిజ్య శాఖలో స్పెషల్ సెక్రెటరీ హోదాలో రాజేశ్ అగర్వాల్ సేవలు అందిస్తున్నారు.

### డెడ్‌లైన్ల లెక్కన ఒప్పందాలు కుదుర్చుకోం

గత వారం భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. డెడ్‌లైన్ల లెక్కన ఏ వాణిజ్య ఒప్పందాన్నీ భారత్ కుదుర్చుకోదని ఆయన స్పష్టం చేశారు. భారత్ ప్రయోజనాలకు అనుగుణంగా చర్చలు కొలిక్కి వచ్చాకే, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటామన్నారు. ఇరుదేశాలు లబ్ధిపొందే



పరిస్థితి ఉన్నప్పుడే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ) కుదురుతాయని పీయుష్ గోయల్ తేల్చి చెప్పారు.

### జులై 9తో ముగిసిన 90 రోజుల డెడ్‌లైన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచ దేశాలపై భారీ దిగుమతి సుంకాలను విధిస్తూ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆయా దేశాల వినతి మేరకు ఈ సుంకాల అమలును 90 రోజుల పాటు నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు. 90 రోజుల డెడ్‌లైన్ ముగిసేలోగా తమ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ప్రపంచ దేశాలను ట్రంప్ హెచ్చరించారు. ఈ డెడ్‌లైన్ జులై 9వ తేదీనే ముగిసింది. దీంతో ఈ గడువును ఆగస్టు 1 వరకు పొడిగిస్తూ వైట్ హౌస్ ప్రకటన చేసింది. అంటే ఆగస్టు 1లోగా ప్రపంచ దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి. త్వరలోనే భారత్‌తో డీల్ కుదురుతుందని ఇటీవలే విలేకరుల సమావేశంలో ట్రంప్ వెల్లడించారు. ఇక ఇదే సమయంలో తమతో చర్చలపై ఆసక్తి చూపని 21 దేశాలపై ఆగస్టు 1 నుంచి భారీ దిగుమతి సుంకాలను విధిస్తామని తెలిపారు. ఈ లిస్టులో భారత్ పొరుగుదేశం బంగ్లాదేశ్ కూడా ఉంది.

### బలంగా వాదన వినిపిస్తున్న భారత్

తమ దేశానికి చెందిన వ్యవసాయ, డెయిరీ రంగాల ఉత్పత్తులపై సుంకాలను తగ్గించమని భారత్‌ను అమెరికా కోరుతోంది. అయితే ఈవిషయంలో భారత్ ఏమాత్రం రాజీపడటం లేదు. డెయిరీ ఉత్పత్తులపై సుంకాల విషయంలో ఇప్పటివరకు ఏ దేశానికీ తాము తగ్గింపును కానీ, మినహాయింపును కానీ ఇవ్వలేదని అగ్ర రాజ్యానికి భారత్ తేల్చి చెబుతోంది. ఆగస్టు 1 వరకు భారత దిగుమతులపై 26 శాతం సుంకాన్ని విధిస్తామని అమెరికా అంటోంది. అయితే వెంటనే ఈ సుంకాన్ని విధించడం ఆపాలని భారత్ కోరుతోంది. త్వరలో జరిగే చర్చల్లో ఈ అంశాన్ని భారత్ ప్రధానంగా లేవనెత్తనుంది. అల్యూమినియంపై విధిస్తున్న 50 శాతం దిగుమతి సుంకాన్ని, వాహన ఉత్పత్తులపై విధిస్తున్న 25 శాతం సుంకాన్ని సడలించాలని అమెరికాను భారత్ డిమాండ్ చేస్తోంది.

# సంపాదకీయం

## భారత పౌరుల ఓటుహక్కుపై దాడి

భారత గణతంత్ర రాజ్యంలో పుట్టిన, పుట్టబోయే ప్రతి భారత పౌరుడికి ఒక విలువైన ఆస్తి ఉన్నది. ఓటు హక్కే ఆ అమూల్య ఆస్తి. భారత పౌరుల సామూహిక ఓటు హక్కుల తొలగింపునకు మన పాలకులు ఇప్పుడొక సాహసోపేతమైన ప్రయత్నం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ %-% 'సర్')ను చేపట్టనున్నట్టు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ బృహత్ కార్యానికి తొలుత బిహార్‌లో శ్రీకారం చుట్టారు. ఆ తరువాత త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలోను, ఆపై విశాల భారతదేశమంతటా ఆ ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టి పూర్తి చేస్తారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కచ్చితంగా భారత పౌరుల సామూహిక ఓటుహక్కుల తొలగింపే, సందేహం లేదు. నోట్ బంది (పెద్ద నోట్ల రద్దు%-% డీమోనిటైజేషన్), దేశ్ బంది (కోవిడ్ ఆపత్కాలంలో లాక్‌డౌన్) గుర్తున్నాయా? ఇప్పుడు ఓటుబంది (సామూహిక ఓటు హక్కుల తొలగింపు)కే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు పూనుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్దేశం ఏమో గానీ ఈ ప్రక్రియ ప్రాథమికంగా లోపభూయిష్టమైనది, చాలా హానికరమైనది, నైతికంగా ఎంత మాత్రం సమర్థించలేనిది. 'సర్' పర్యవసానాలు భయానకంగా కనిపిస్తున్నాయా? ఆ ప్రతిపాదన వాస్తవికంగా లేదు. భయాందోళనలకు దారి తీసేదిగా ఉన్నది. దానిని నిశితంగా పరిశీలిద్దాం. ప్రస్తుతమున్న ఓటర్ల జాబితాను పునఃపరీక్షించడం ద్వారా ప్రత్యేక సమగ్ర సవరణ ఎనాడో జరిగి ఉండవలసిన ప్రక్రియ అనే భావన చాలా మందిలో ఉన్నది. దీనిని పక్కన పెడదాం. బిహార్‌లో అటువంటి ప్రక్రియ ఆరు నెలల క్రితమే జరిగింది. లక్షలాది కొత్త ఓటర్ల పేర్లను చేర్చారు. దాదాపుగా అంతే సంఖ్యలో పాత ఓటర్ల పేర్లను తొలగించారు. చెప్పుకోదగ్గ ఫిర్యాదులు ఏవీ రాలేదు. అయితే ఎన్నికల సంఘం ఇప్పుడు ఆదేశించిన ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తిగా కొత్త ప్రక్రియ. సరికొత్తగా ఆరంభించి పూర్తి చేసేది. ఓటర్ల జాబితాను కొత్తగా రూపొందిస్తారు. గతంలో ఎన్నడూ జరగనిది. సమగ్ర సవరణ పేరిట గతంలో ఓటర్ల జాబితా సవరణ జరిగేది. ఓటర్ల జాబితా కంప్యూటరీకరణతో 2003 తరువాత అటువంటి సవరణ ప్రక్రియను కొనసాగించలేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం పూర్తిగా ఒక కొత్త ప్రక్రియను ప్రారంభించింది. ఈ కొత్త ప్రక్రియతో ఓటర్ల జాబితాలో తన పేరు ఉండేలా చూసుకునే బాధ్యత పూర్తిగా పౌరుడిదే. రాజ్యవ్యవస్థకు ఎంత మాత్రం సంబంధముండదు. జూలై 25లోగా పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫామ్‌ను సమర్పించని వారి పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉండదు. అలా ఉండేలా చూసుకోవలసిన బాధ్యత పూర్తిగా పౌరుడిదే. మరింత ఘోరమైన విషయమేమిటంటే ఓటర్ల జాబితాలో ఉండేందుకు అర్హత పొందాలంటే ప్రతి వ్యక్తీ తన భారత పౌరసత్వాన్ని ధ్రువీకరించే ప్రామాణిక పత్రాలు విధిగా సమకూర్చాలి. ఇది నిజానికి అనధికారిక జాతీయ పౌర పట్టికే (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్) అవుతుంది. ప్రత్యేక సమగ్ర సవరణ అసలు ఉద్దేశాలను ఎన్నికల సంఘం చాలా తెలివిగా కప్పిపుచ్చుతోంది. అవేమిటో శోధిద్దాం. ఓటర్ల జాబితాలో ఉండే అర్హత పొందేందుకు అవసరమైన డాక్యుమెంటరీ రుజువులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఎన్నికల సంఘం ఉత్తర్వు స్పష్టంగా ఉన్నది: ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్‌ను ప్రస్తుత ఫోటో, సంతకాలు, కొన్ని మౌలిక వివరాలతో నింపి, పౌరసత్వ రుజువుతో సమర్పించాలి. 2003 నాటి ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారి (పేరు, నివాసం మారకుండా ఉంటే) కొత్త జాబితాలో స్థానం సంపాదించుకోవడం సులువవుతోంది. 2003 ఓటర్ల జాబితాలో తమ పేరు ఉన్న పేజీ కాపీని తమ ఎన్యూమరేషన్ ఫామ్‌తో జత చేసి ఇవ్వాలి. ఇది వారి పౌరసత్వానికి రుజువుగా పరిగణితమవుతుంది. 4.96 కోట్ల మందికి (ప్రస్తుతం ఓటర్ల జాబితాలో ఉన్న 63 శాతం మంది) ఈ దగ్గరి దోవను ఉపయోగించుకునేందుకు అర్హులు అని ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా ఓటర్ల జాబితాలో ఉండేందుకు తమ అర్హతలను నిరూపించుకోవల్సినవారు 3 కోట్ల మంది కంటే తక్కువగా ఉంటారని పేర్కొంది. ఇదొక విచిత్ర వాదన అని, ఇందులో నిజం లేదని రాహుల్ శాస్త్రి నిర్ధారించారు (జూలై 1, 'డేటా పాయింట్', ది హిందూ). 2003 నుంచి మరణాల సంఖ్యను, వలసపోయిన వారి సంఖ్యను, నివాసం మారిన వారి సంఖ్యను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోలేదని, తత్కారణంగా కొత్త ఓటర్ల జాబితాలో ఉండేందుకు తమ అర్హతలను నిరూపించుకోవల్సిన వారి సంఖ్య యథార్థంగా 3.16 కోట్లు అని రాహుల్ శాస్త్రి నిరూపించారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలోని 7.9 కోట్ల మందిలో 4.74 మంది పుట్టిన తేదీ, ఊరుకు సంబంధించిన రుజువులతో తమ పౌరసత్వాన్ని రుజువు చేసుకోవలసి ఉంటుంది. ఇటువంటి బాధ్యత ఉన్న వారిని మూడు తరగతులుగా వర్గీకరించవచ్చు. మొదటి తరగతివారు 38 సంవత్సరాలకు మించిన వయసు ఉన్నవారు (జూలై 1, 1987కు ముందు పుట్టిన వారు). వివిధ కారణాల వల్ల 2003 నాటి ఓటర్ల జాబితాలో పేరు లేని వీరు తమ పుట్టిన తేదీ, ఊరుకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. 20 నుంచి 38 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు (జూలై 1, 1987, డిసెంబర్ 2, 2004 మధ్య పుట్టినవారు) రెండు రుజువులు చూపవలసి ఉన్నది. తాము పుట్టిన తేదీతో పాటు తల్లి లేదా తండ్రి పుట్టిన తేదీకి కూడా ధ్రువీకరణపత్రాలు ఇవ్వవలసి ఉంటుంది. ఇక 18 నుంచి 20 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు (డిసెంబర్ 2, 2004 తరువాత పుట్టినవారు) మూడు రుజువులు సమర్పించవలసి ఉంటుంది. తమ సొంత పుట్టిన తేదీతో పాటు తల్లి, తండ్రి పుట్టిన తేదీల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. 2003 ఓటర్ల జాబితాలో తల్లిదండ్రుల పేర్లు వారి పుట్టిన తేదీలకు రుజువులుగా పరిగణన అవుతాయి.

## ట్రంప్ తిరుగుబాటు!



ఈసారి ఎలాగైనా నోబెల్ శాంతి బహుమతి చేజిక్కించుకోవాలన్న ఆత్రపడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఆగ్రహించి ఉక్రెయిన్‌కు తిరిగి ఆయుధాలు సరఫరా చేయబోతున్నట్టు మంగళవారం ప్రకటించారు. ట్రంప్ వచ్చే నాటికే రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండగా దాన్ని ఆపాలంటూ పిలుపునిచ్చి పలు దఫాలు రెండు దేశాలతోనూ మాట్లాడారు. దూతల్ని పంపారు. కానీ పుతిన్ ముందు అవేమీ పనిచేయలేదు. మారణాయుధాల డ్రోన్‌లతో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు పలు నగరాలపై దాడులు సాగిస్తూనే ఉన్నారు. అమెరికా నుంచి ఆయుధ సరఫరా నిలిచి పోవటం, దాడులకు అనువైన వేసవి కాలం కావటం రష్యాకు కలిసొచ్చింది. తూర్పు ఉక్రెయిన్‌లోని డొనెస్క్ ప్రాంతాన్ని కైవసం చేసుకోవటం ఆయన లక్ష్యంగా కనబడుతోంది. 2022 తర్వాత ఈ ప్రాంతంలో రష్యాది పైచేయి కావటం ఇదే తొలిసారి. ఇప్పటికే డొనెస్క్ ప్రాంతంలో మూడింట రెండొంతుల ప్రాంతం రష్యా దళాల అధీనమైంది. అక్కడి కాస్టన్‌టేనుకా నగరం తమ వశమైతే డొనెస్క్ ప్రాంతంలో వరసగా ఉన్న నగరాలన్నీ కుప్పకూలుతాయని ఆ దళాలు భావిస్తున్నాయి. దౌత్యం నెరపదల్చుకున్నప్పుడు నిర్దిష్టమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలి. మధ్యవర్తిగా రెండు పక్షాలతో మాట్లాడి వారి డిమాండ్లేమిటో ముందు తెలుసుకోవాలి. అటు ఉభయ పక్షాలూ కొంత తగ్గటానికి సిద్ధపడాలి. తగ్గటం మాట అటుంచి రష్యా%-%ఉక్రెయిన్‌లు రెండూ యుద్ధం కొన సాగింపులోని నిరర్థకతను గుర్తించటం లేదు. ఎప్పటిలా అమెరికా ఆయుధాలు అందజేస్తే తన వంతుగా రష్యాపై దాడులు సాగిస్తాననీ, పర్యవసానంగా ఎప్పటికైనా ఆధిక్యత సాధించగలననీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెబుతున్నారు. ఈ మాటలు మాట్లాడేది ఆయనే అయినా, పలికి స్తున్నది పాశ్చాత్య దేశాలు. ట్రంప్ ఊగిసలాట ధోరణి, దేనికీ కట్టుబడి ఉండని ఆయన వైఖరి వగైరాలు ఏదో దశలో ఉక్రెయిన్‌కు అక్కరకొస్తాయని అవి భావిస్తున్నాయి. నిజానికి ఉక్రెయిన్ ఈ యుద్ధంలో ఎప్పుడో ఓటమిపాలైంది. దాన్ని కప్పిపుచ్చటానికి బైడెన్ ఏలుబడిలోని అమెరికా, పాశ్చాత్య దేశాలూ ఎప్పటికప్పుడు ఉక్రెయిన్‌కు అధునాతన ఆయుధాలందిస్తూ రష్యా నగరాలపై, దాని యుద్ధ నౌకలపై, ఇతరేతర కీలక ప్రాంతాలపై దాడులు కొనసాగేలా చూశాయి. కానీ ట్రంప్ వచ్చాక ఆయుధ సాయం ఆగిపోయింది. ఆర్థిక సాయమూ నిలిచిపోయింది. పాశ్చాత్య దేశాలు అతి కష్టమ్మీద తమ వంతుగా ఆ బరువును భుజాలకెత్తుకున్నా అది ఏ మూలకూ చాలటం లేదు. అందుకే గత పక్షం రోజులుగా రష్యా సాగిస్తున్న వరస దాడులతో ఉక్రెయిన్‌కు ఊపిరాడటం లేదు. డొనెస్క్ నగరాన్ని రక్షించటంలో నిమగ్నమైన తన దళాలకు ఆహారమూ, ఆయుధాలూ పంపటం మాట అటుంచి కనీసం గాయపడినవారిని వెనక్కి తీసుకొచ్చే వెసులుబాటు కూడా దొరకటం లేదు. ఆ నగరం చుట్టూవున్న ప్రాంతాలన్నీ రష్యా చేజిక్కించుకుంది. నిజానికి ఈ యుద్ధం ఉక్రెయిన్ స్వయంకృతం. అమెరికా, పాశ్చాత్య దేశాల మాట విని రష్యాపై గిల్లికజ్జాలకు పోయింది. పక్షంరోజుల్లో రష్యాను దారికి తీసుకురాగలమని పాశ్చాత్య దేశాలు విశ్వసించాయి. రష్యా తమపైకి దండెత్తి వస్తే 'నాటో' సైన్యాలతో దాన్ని సులభంగా మట్టికరిపించగలమను కున్నాయి. ఇందుకోసం ఉక్రెయిన్‌లో తమకు అనుకూలుడైన జెలెన్‌స్కీకి పట్టంగట్టాయి. రష్యాతో సమవుజ్జీ కాకపోవటంతో ఇప్పటికే ఆ దేశం తీవ్రంగా నష్టపోయింది. పాశ్చాత్య దేశాల బాసటతో రష్యాకు నష్టం కలిగించిన మాట నిజమే అయినా, అదే ఇప్పుడు రష్యా పట్టుదలకు కారణమైంది. యుద్ధం ఆపాలని ట్రంప్ నేరుగా పుతిన్‌తో ఫోన్ సంభాషణలు సాగించినప్పుడు ఆయన 'మూల కారణాల'ను ప్రస్తావించారని, అవి పరిష్కారం అయితే తప్ప యుద్ధం ఆపేది లేదన్నారని కథనాలు వెలువడ్డాయి. ఆ మూల కారణాల్లో నాటో దూకుడు ఒకటైతే, ఉక్రెయిన్‌ను ఉసిగొల్పటం రెండోది. యూరప్ భద్రతకు సంబంధించి కొత్త అమరిక ఉండాలని, యుద్ధం ఆగాక ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వమీయరాదని పుతిన్ కోరుతున్నారు. నాటో కూటమి ఏర్పడినప్పుడు సోవియెట్ యూనియన్ నుంచి పశ్చిమ యూరప్‌ను పరిరక్షించటమే ధ్యేయమని అది ప్రకటించింది. అదే నిజమైతే 1989లో సోవియెట్ కుప్పకూలి అనేక దేశాలుగా విడివడినాక నాటో అవసరం ఏముంది? సోవియెట్ చివరి అధినేత గోర్బచెవ్ అప్పట్లో ఒక ప్రతిపాదన చేశారు. 'నాటోను రద్దయినా చేయండి... లేక ఆ కూటమిలో మాకు చోటైనా ఇవ్వండి' అన్నదే దాని సారాంశం. అందువల్ల యూరప్ బలపడుతుందనీ, సౌభాగ్యవంతమవుతుందనీ ఆయన చెప్పారు. కానీ అమెరికా ఇందులో కీడు శంకించింది. యూరప్ తనను మించి ఎదుగుతుందని భయపడింది. తూర్పు యూరప్ దేశాలను నాటోలో చేర్చుకోబోమని అప్పట్లో గోర్బచెవ్‌కి హామీ ఇచ్చారు. కానీ అర డజను దేశాలకు సభ్యత్వమిచ్చారు. వేరే దేశాలతో సరిహద్దు తగాదాలు లేని దేశాలను మాత్రమే చేర్చుకోవాలన్న నిబంధనకు మంగళం పాడారు. చివరకు ఉక్రెయిన్‌ను చేర్చుకోవటానికీ సిద్ధపడ్డారు. రష్యాపైకి ఉసిగొల్పారు. వీటిని చర్చించకుండా, ఎలాంటి పరిష్కారం అవసరమో యోచించకుండా ట్రంప్ తన ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా 'యుద్ధం ఆపండం'టూ సందేశాలు పెడుతూ, నోబెల్ శాంతి బహుమతి కోసం ఎదురుచూస్తూ కాలం గడిపితే ఫలితం ఉండదు. ట్రంప్ నిజంగా యుద్ధం ఆపదల్చుకుంటే తటస్థ ఉక్రెయిన్‌కు పూచీపడాలి. నాటో విస్తరణ ఉండబోదని తెలపాలి. ట్రంప్ ఆ పని చేయగలరా?

## ఠాక్రే సోదరుల యుగళం


రాజకీయాల్లో ఏ నిర్ణయం ఎటువైపు లాక్కెళుతుందో చెప్పటం కష్టం. మహారాష్ట్రలో నిరుడు నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాలకు 235 గెల్చుకుని అధికారంలోకొచ్చిన బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి... అంతా సవ్యంగా ఉందనుకున్న వేళ హిందీని ప్రాథమిక విద్య స్థాయిలో ఒకటో తరగతి నుంచి తృతీయ భాషగా నేర్చుకు తీరాలని జీవో తీసుకొచ్చి కష్టాల్లో పడింది. అటు తర్వాత రాష్ట్రంలో క్రమేపీ హిందీ వ్యతిరేక, మరాఠీ ఆత్మగౌరవ ఉద్యమం బలపడు తుండటాన్ని గమనించి గత్యంతరం లేక దాన్ని వెనక్కు తీసుకుంది. కానీ ఇలా వచ్చి, అలా పోయిన ఆ జీవో చేసిన చేటు అంతా ఇంతా కాదు. రక్త సంబంధాన్ని కూడా బేఖాతరు చేసి గత రెండు దశాబ్దాలుగా పరస్పరం కత్తులు నూరుకుంటున్న రెండు దాయాది వర్గాలను అది ఏకం చేసింది. మహాయుతికి రాజకీయంగా తగని తలనొప్పి తెచ్చిపెట్టింది. బాల్ ఠాక్రే వున్న రోజుల్లోనే అన్న దమ్ముల పిల్లలైన రాజ్ ఠాక్రే, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే కయ్యానికి దిగారు. వీరిలో ఉద్ధవ్, బాల్ ఠాక్రే కుమారుడు. శివసేనపై ఎవరి ఆధిపత్యం ఉండాలన్న అంశంలో అన్నదమ్ములు తగువు పడ్డారు. అవసాన దశలో బాల్ ఠాక్రే రాజీకి ఎంతగానో ప్రయత్నించినా ఇద్దరికిద్దరూ పట్టుదలకు పోయారు. చివరకు 2005లో ఉద్ధవ్‌ను బాల్ ఠాక్రే తన వారసుడిగా ప్రకటించటంతో శివసేన నుంచి రాజ్ నిష్క్రమించారు. మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) పేరిట పార్టీ స్థాపించారు. మధ్యలో ఒకటి రెండుసార్లు కుటుంబీకంగా కలిసిన సందర్భాలుండొచ్చుగానీ ఒకే వేదికను పంచు కున్నది లేదు. రాజకీయాల్లో కలిసి పనిచేస్తామని చెప్పింది లేదు. కానీ ఆ పని మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవీస్ చేయగలిగారు. తప్పనిసరి హిందీ జీవోతో వారిని సన్నిహితం చేశారు. బీజేపీకి అధికారమే పరమావధి కాదు. దాని ఎజెండా దానికుంది. దేశవ్యాప్తంగా ఎప్పటికైనా హిందీని జాతీయ స్థాయిలో అధికార భాష చేసి తీరాలన్న సంకల్పం అందులో ఒకటి. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఎన్ని వాగ్దానాలైనా ఇవ్వొచ్చుగానీ హిందీకి ప్రాముఖ్యమీయటం దాని ప్రచ్ఛన్న సంకల్పం. ఈమధ్య కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇంగ్లిష్ మాట్లాడేవారంతా సిగ్గుపడే రోజొకటి వస్తుందని ప్రకటించటం యాదృచ్ఛికం కాదు. ఆ మాటెలావున్నా బీజేపీకీ, ఠాక్రే సోదరులకూ రెండు అంశాల్లో ఏకీభావం వుంది. అవి ఒకటి %-% హిందూ, రెండు %-% హిందూస్తాన్. కానీ హిందీ విషయంలోనే ఆ సోదరులకు బీజేపీతో పేచీ. అధికార పంపకం సమస్య సరేసరి. ఏదేమైనా అసాధ్య మనుకున్నది జరిగిపోయింది. సోదరులిద్దరూ ఏకమయ్యారు. హిందీ జీవోను వెనక్కి తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ముంబైలో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాజ్ ఠాక్రే భవిష్యత్తు కార్యాచరణ గురించి చెప్పటానికి కొంత మొహమాట పడ్డారుగానీ ఉద్ధవ్ ఠాక్రే నేరుగా చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు పార్టీల మధ్యా పొత్తు ఉంటుందని ప్రకటించారు. బాల్ ఠాక్రే కాలంలో ముంబైలో శివసేన తిరుగులేని పక్షంగా ఉండేది. తిరిగి ఆ వైభవాన్ని తీసుకురావాలన్నది ఉద్ధవ్ ఉద్దేశం. కానీ అదంత సులభమేమీ కాదు. నాయకులిద్దరూ



కలిసినంత మాత్రాన శ్రేణులు అంత తేలిగ్గా ఏకమవుతాయా అన్నది ప్రశ్నార్థకం. ఎందుకంటే గత ఇరవైయ్యేళ్లుగా ఆ పార్టీల మధ్య దాయాది పోరు నడుస్తోంది. అదీగాక ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన (యూబీటీ) ఎన్సీపీ, కాంగ్రెస్‌లతో ఇప్ప టికే మహావికాస్ అఘాదీ(ఎంవీఏ)లో భాగస్వామిగా ఉంది. సోదరులిద్దరూ ఏకమైతే ఎంవీఏ కూటమి అయోమయంలో పడుతుంది. ఉద్ధవ్ ఆ రెండు పార్టీలతో కలిసి ప్రయాణించగలుగు తున్నారు. కానీ రాజ్ అందుకు సిద్ధపడతారా లేక వారిద్దరూ కలిసి ఇక ఎంవీఏ కథ ముగిస్తారా అన్నది చూడాల్సి ఉంది. కానీ ఈ కలయిక రాజకీయాల్లో ఒక కొత్త దూకుడును ప్రవేశపెట్టింది. ముంబైలో బతకడానికొచ్చినవారు మరాఠీ నేర్చుకు తీరాలని విజయోత్సవ ర్యాలీలో రాజ్ ప్రకటించారు. ఇక శ్రేణులు రెచ్చిపోవటంలో వింతేముంది? నిజానికి ఆ ప్రకటనకు ముందే ముంబైలో ప్రముఖ ఇన్వెస్టర్ సుశీల్ కేడియా 'మరాఠీ నేర్చుకొనేది లేదం'టూ ట్విటర్‌లో ప్రకటించాక ఈ నెల 3న ఎంఎన్ఎస్ శ్రేణులు ఆయన కార్యాలయంపైబడి విధ్వంసానికి పూనుకున్నాయి. దీన్ని రాజ్ ఖండించకపోగా 'మరాఠీ మాట్లాడనంత మాత్రాన ఎవరినీ కొట్టనవసరం లేదు. కానీ అనవసర డ్రామాకు దిగేవారి కర్ణభేరికి కింద తగిలేలా కొట్టండ'ని పిలుపునిచ్చారు. భాషాధిపత్యం తగువు ఈనాటిది కాదు. దేశానికి జాతీయ భాష అవసరమనీ, అది హిందీ అయితీరాలనీ జాతీయోద్యమ కాలంలో కాంగ్రెస్ నేతలు వాదించారు. వారిపై వినాయక్ దామోదర్ సావర్కర్, ఆరెస్సెస్‌ల ప్రభావం ఉంది. కానీ తమిళనాడు ద్రవిడ ఉద్యమ నాయకులతోపాటు ప్రఖ్యాత తెలుగు రచయిత శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి వంటి వారు హిందీ వ్యతిరేకతను చాటారు. స్వాతంత్ర్యం వచ్చాక హిందీని జాతీయ భాషగా చేయబోమని హామీ ఇస్తేనే కాంగ్రెస్‌తో కలిసి నడ వాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎన్డీయే పాలకులు మాత్రమే కాదు... యూపీఏ ఏలు బడిలో సైతం హిందీ ఆధిపత్యాన్ని నిలపాలని శతధా ప్రయత్నించారు. దక్షిణాదిన అందుకు ప్రతిఘటన వస్తూనే ఉంది. భాషా సంస్కృతులు సున్నితమైనవి. ప్రజామోదం లేకుండా వాటి జోలికి పోకపోవటం ఉత్తమం. ప్రస్తుతానికి రాజకీయంగా అయోమయంలో ఉన్న ఠాక్రే సోదరులకు మరో ఆర్నెల్లలో జరగబోయే స్థానిక ఎన్నికలకు హిందీ జీవో అందివచ్చిందన్నది వాస్తవం. ప్రజల మనోభావాల్ని బేఖాతరు చేస్తే అధికార కూటమికి చేటు వచ్చే అవకాశం కూడా లేకపోలేదు.

## కారుచీకట్లో బ్రిక్స్ కాంతిరేఖ

ఒంటరి ప్రయాణంకన్నా సమష్టిగా ముందడుగు వేయటం ఎప్పుడూ మంచిదే. ఒకప్పుడు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల ద్వారా ప్రపంచ దేశాలను శాసించిన సంపన్న రాజ్యాలు ఇప్పుడు నేరుగా ఆ పని చేయాలనుకుంటున్నాయి. తమకు ఇన్నాళ్లూ అన్యాయం జరిగిపోయిందని ఆక్రోశిస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాగిస్తున్న 'అధిక సుంకాల' బెదిరింపు ఆ కోవ లోనిదే. ఈ విషయంలో ట్రంప్ జయాపజయాలను చూశాక, ఇప్పుడు ఆయన్ను ప్రతిఘటిస్తున్న ఇతర సంపన్న రాజ్యాలు సైతం ఆ దోవకే పోతాయి. ఎవరికి వారు ద్వైపాక్షిక ఒప్పందాల్లో అధిక సుంకాల కోసం ఒత్తిళ్లు తెస్తారు. ఇలాంటి వర్తమాన పరిస్థితుల్లో బ్రిక్స్ వంటి ప్రాంతీయ కూటముల అవసరం, ప్రాముఖ్యత గతం కన్నా ఎంతో పెరిగాయి. ముఖ్యంగా సహజ వనరులు పుష్కలంగా వున్నా పేదరికంలో మగ్గుతున్న దక్షిణ దేశాల స్వరం వినిపించటానికి బ్రిక్స్ తోడ్పడుతోంది. ఆదివారం ప్రారంభమైన రెండు రోజుల బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ముందు ఈ నెల 2నుంచి ప్రధాని నరేంద్ర మోదీ అయిదు దక్షిణార్ధ గోళ దేశాల పర్యటన ప్రారంభించారు. ఘనా, ట్రినిడాడ్, టుబాగో, అర్జెంటీనా దేశాల్ని ఇప్పటికే సందర్శించగా... ఈ శిఖ రాగ్ర సదస్సు నిర్వహించిన బ్రెజిల్‌లో మంగళవారం కూడా పర్యటించి ఆ మరునాడు నమీబియా వెళ్లారు. ఆ దేశాల సమస్యల్ని స్వయంగా అవగాహన చేసుకోవటానికి ఈ పర్యటన దోహదపడింది. అందుకే... బ్రిక్స్ సదస్సులో ఆయన దక్షిణార్ధ గోళ దేశాల తరఫున బలంగా స్వరం వినిపించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతూ కూడా ఆ దేశాలు వివక్షను ఎదుర్కొంటున్న వైనాన్నీ, వనరుల పంపిణీ, అభివృద్ధి, భద్రత వంటి అంశాల్లో వాటిని విస్మరిస్తున్న ధోరణినీ ప్రస్తావించారు. అంతర్జాతీయ వేదికల్లో వాటికి స్థానం లేకపోవటాన్ని ఎత్తి చూపారు. అంతక్రితం మాటెలా ఉన్నా కనీసం బ్రిక్స్ ఆవిర్భావం తర్వాతైనా దక్షిణార్ధ గోళ దేశాల్లో పర్యటించి వాటితో మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకోవాలని గత ప్రధానులు అనుకోలేదు. మన ప్రధానొకరు ఘనా పర్యటించటం ఇదే తొలిసారైతే, అర్జెంటీనాకు వెళ్లటం 57 ఏళ్ల తర్వాత మొదటిసారి. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాలతో తొలుత ఏర్పడిన బ్రిక్స్‌లో దక్షిణాఫ్రికా చేరగా, తాజాగా చేరిన ఇండొనేసియాతో కలుపుకొని మొత్తం సభ్యదేశాలు 11 అయ్యాయి. భాగస్వామ్య దేశాలు తొమ్మిది, ఆహ్వానిత దేశాలు ఎనిమిది వుండగా, రియో డీ జెనీరో సదస్సుకు ఏడు




అంతర్జాతీయ సంస్థల చీఫ్‌లు హాజరయ్యారు. సంస్థ పరిధి విస్తృతం అయ్యేకొద్దీ దాని బాధ్యతలు పెరుగుతాయి. ఆ మేరకు అంతర్జాతీయ వ్యవహారాల్లో దాని ప్రభావం కూడా ఎక్కువవుతుంది. అయితే అందరిదీ ఒక్క గొంతు అయినప్పుడే, ఉమ్మడి ప్రయోజనాల కోసం సభ్య దేశాలన్నీ అంకిత భావంతో పనిచేసినప్పుడే అది ప్రభావవంతమైన పాత్ర పోషించగలుగుతుంది. ప్రపంచం శరవేగంగా మారుతోంది. కరోనా మహమ్మారి విరుచుకు పడ్డాక సంపన్న రాజ్యాలు సైతం కుదేలయ్యాయి. జననష్టంతో పాటు లాక్‌డౌన్ కారణంగా చాలా ఆర్థిక వ్యవస్థలు కుప్ప కూలాయి. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ రెండోసారి వచ్చాక పాత విధానాలకు పాతరేసి కొత్త కొత్త నిబంధనలతో ప్రపంచ దేశాలను ఊపిరాడకుండా చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక,సాంకేతిక, విద్యారంగాల్లో పరస్పరం సహకారం పెంచుకోవటానికీ, ఎదగటానికీ బ్రిక్స్ వంటిసంస్థలు దోహదపడతాయి. ప్రపంచ సంపద పెరగాలన్నా, ఆ సంపద సక్రమంగా పంపిణీ కావా లన్నా ఇటువంటి సంస్థల అవసరం ఎంతో ఉంటుంది. ఉగ్రవాదం తరచు కోరలు చాస్తున్న తీరుపై బ్రిక్స్ ఆందోళన వ్యక్తం చేయటంతోపాటు ఆ విష యంలో ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్న దేశాలను తూర్పారబట్టడం చైనా వంటి దేశాల కళ్లు తెరిపించాలి. ఉగ్రదాడులు జరిగిన ప్రాంతాన్ని బట్టి, ఆరోపణలొచ్చిన సంస్థలను బట్టి భిన్న వైఖరుల్ని తీసుకుంటున్న చైనా వంటి దేశాలకు బ్రిక్స్ డిక్లరేషన్ చెంపపెట్టు. పాకిస్తాన్‌లో ఆశ్రయం తీసుకుంటూ ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్న జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ వంటివారిపై చర్య తీసుకోవాలని భద్రతామండలిలో వచ్చిన తీర్మానాన్ని వీటో చేసిన ఘనత చైనాది. ఇలాంటి ధోరణి వల్ల ఉగ్రవాదం బలపడుతుందే తప్ప తగ్గదు. తమ వరకూ రాలేదని, తమకు నష్టం జరగలేదని భావించి ఉగ్రవాదంపై ఉదాసీన వైఖరి అవలంబిస్తే అలాంటి దేశాలు సైతం నష్టపోక తప్పదు. పాకిస్తాన్‌లో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో పాలుపంచుకుంటున్న చైనా టెర్రరిస్టుల నుంచి సమస్యల్ని ఎదుర్కొనటం దీన్నే రుజువుచేస్తోంది. సంపన్న రాజ్యాల కూటమి జీ%-%7 సదస్సుకు గత నెలలో పరిశీలక హోదాలో హాజరైన మన దేశం ఇప్పుడు బ్రిక్స్‌లో ప్రధాన పాత్ర పోషించింది. సదస్సుకు రష్యా, చైనా అధినేతలు వేర్వేరు కారణాల వల్ల రాలేదు. రష్యా అధినేత పుతిన్‌పై ఉక్రెయిన్ దురాక్రమణకు సంబంధించి అంత ర్జాతీయ న్యాయస్థానంలో నేరారోపణలు ఉండటంతో రాలేక, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొ నాల్సి వచ్చింది. ఇక షీ జిన్‌పింగ్ తరఫున ప్రతినిధి హాజరయ్యారు. వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు తీసుకోవాల్సిన భారత్‌కు ఒకరకంగా ఇప్పటినుంచే బాధ్యతలు మొదలైనట్టు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక రకమైన అనిశ్చితి అలుముకుంది. ఇది మళ్లీ జవసత్వాలు పుంజుకోవాలంటే ఘర్షణ వాతావరణం సమసిపోవాలి. సామరస్య వాతావరణం ఏర్పడాలి. అందుకు బ్రిక్స్ ఆచరణ దోహదపడాలి.

## సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్,



పుట్టపర్తి **జూలై** : పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గురు పూర్ణిమ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మహా సమాధిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి తో పాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్ జే రత్నాకర్ మహా సమాధిని దర్శించుచున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువులో ఏర్పాటుచేసిన మెగా పిటిఎం 2 కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ బాబు, సత్య సాయి మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. నవంబర్ లో జరిగే బాబా 100 వ శతజయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. అనంతరం నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు సత్య సాయి ఎయిర్పోర్ట్ చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రికి సత్య సాయి జిల్లాకి చెందిన మంత్రులు సవితమ్మ ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి , పరిటాల సునీతమ్మ , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్ ,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ , మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ముఖ్యమంత్రి కి వీడ్కోలు పలికారు.సత్యసాయి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ సత్య సాయి జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా నియోజకవర్గాల సమస్యలపై చర్చించారు అదేవిధంగా పార్టీ కార్యక్రమాలపై వ్యక్తిగతంగా మాట్లాడారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ తో కలసి మంత్రి నారా లోకేష్ సత్య సాయి ఎయిర్ పోర్ట్ నుంచి బెంగళూరుకు తరలి వెళ్లారు.నారా లోకేష్ కు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు ఘనంగా వీడ్కోలు పలికారు.


## కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందాం

### కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్



పుట్టపర్తి, : రాయలసీమ జిల్లాల్లో కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందామని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణం, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, అలాగే కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలన్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్, ఎన్ఆర్ఈజీఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయి అనేది అధికారులకు క్షుణ్ణంగా తెలుసని, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగా తీసుకురావచ్చు అనేదానిపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేపు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చుని తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితుల గురించి తెలియజేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి, వివిధ పంటల సాగు వివరాలు, ఇరిగేషన్ అంశాల గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేల?ండ్ రీజియన్ మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని, సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని కాంట్రాక్టు సంస్థలకు అడ్వాన్సులు



విజయవాడ, జూలై 10(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టు సంస్థలకు సీఆర్‌డీఏ మొబిలైజేషన్ అడ్వాన్సులు అందించింది. ఇప్పటి వరకు రూ.337.46 కోట్లు చెల్లించింది. దీంతో పనులు మరింతగా పరుగులు పెట్టనున్నాయి. రాజధాని పరిధిలో రూ.45వేల కోట్ల విలువైన పనులు దశల వారీగా ప్రారంభమవుతున్నాయి. ఎన్‌సీసీ లిమిటెడ్‌కు రూ.125.64 కోట్లు, బీఎసఆర్ ఇండియా లిమిటెడ్ (బీఎసఆర్‌ఐఎల్)కు రూ.71.42 కోట్లు, ఆర్‌వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఆర్‌వీఆర్)కు రూ.49.80 కోట్లు, మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.90.60 కోట్లు చొప్పున మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించారు.

## కొత్తచెరువు మెగా పిటిఎం 2 సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో

# పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అద్భుత ప్రసంగం...

మనరాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్పనేత చంద్రబాబు
నారా లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో
తీసుకొచ్చిన అనేక విప్లవాత్మకమైన
మార్పులు ఎంతో అద్భుతం.
మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన ఏపీవిద్యా
విధానాలపై దృష్టి సాధించిన ఇతర రాష్ట్రాలు.
తల్లికి వందనం ఏపీలో తప్ప దేశంలో
ఎక్కడా ఇంత మంచి పథకం లేదు.
చంద్రబాబు నాయకత్వంలో ఎమ్మెల్యేగా
పనిచేయడం నా అదృష్టం
ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో పుట్టపర్తి నియోజకవర్గ
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భావోద్వేగ ప్రసంగం..
పుట్టపర్తి యువ ఎమ్మెల్యే పల్లె సింధూరను ప్రత్యేకంగా
అభినందించిన మంత్రి నారా లోకేష్.




కొత్తచెరువు : చాలా మంచి రోజు .నాకు ఎంతో ఆనందంగా ఉంది .పుట్టపర్తి నియోజకవర్గానికి మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారు ఈ ప్రాంతానికి రావడం వల్ల నియోజక వర్గ రూపురేఖలు మారనున్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఈరోజు ఈ పథకానికి తల్లికి వందనం అని పేరు పెట్టడం వెనుక ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. జీవితంలో తల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నో త్యాగాలు చేసి నవమాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చి ఊపిరి ఇచ్చేది తల్లి. బిడ్డను కంటికి రెప్పలా కాపాడేది తండ్రి. శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కష్టపడే వ్యక్తి గురువు అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకతను తెలియజేశారు. అదేవిధంగా ఒక రాష్ట్ర భవిష్యత్తు కోసం పరితపించే వ్యక్తి ఒక మంచి నాయకుడు అని అలాంటి గొప్ప నాయకుడు మన ఏపి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజల మేలు కోసం ఎంతో దూర దృష్టి, కార్య దక్షతకు నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకు ప్రత్యేక ఉదాహరణ హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణమే కాకుండా హైదరాబాదును ఐటీ కారిడార్ గా పరిచయం చేసి ప్రపంచ దేశాల దృష్టి ఈ తెలుగు ప్రజల గొప్ప నైపుణ్యతను చాటిచెప్పిన వ్యక్తి చంద్రబాబు నాయుడే అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఎన్నో ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని అడుగేస్తున్న రాష్ట్రానికి గత వైసిపి ప్రభుత్వ పెద్దల అనాలోచిత విధానాల వల్ల ఏపీకి రాజధాని లేకుండా మూడు ముక్కలు చేసి మన బిడ్డలకు భవిష్యత్తు లేకుండా చేసిందని పేర్కొన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ఏపీకి ఒక గొప్ప రాజధాని ఉండాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో దూర దృష్టితో ఆలోచన చేసి దేశ విదేశాల్లో ఉన్న రాజధానులకు దీటుగా రాష్ట్రానికి అమరావతి రాజధాని నిర్మాణాన్ని చేపట్టాడని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో గొప్ప రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి 15 వేల కోట్లు తీసుకురావడం జరిగిందని, ఇది గొప్ప చరిత్ర అన్నారు. మన రాష్ట్రానికి రాజధాని ఉంటే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందనీ ,మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆలోచించే వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇది ఎంతో గొప్ప నాయకుడికి ఉన్న నాయకత్వ లక్షణాలని ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి చంద్రబాబును అభివర్ణించారు.అదేవిధంగా మన యువ నాయకుడు రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు యువ గళంలో రథసారథిగా టీడీపీ కార్యకర్తలకు గుండెచప్పుడుయై ,ప్రతి యువతకు కలలు కనే శక్తిగా ఆ కళల సహకారాన్ని నిజం చేసేలా పూర్తి నిచ్చే యువ నాయకుడు మన నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ఈరోజు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ బాబు విద్యారంగంలో సమూలమైన సమగ్రమైన మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. విద్యారంగంలో అనేక కొత్త పాలసీలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో మంత్రిగా నారా లోకేష్ బాబు తీసుకొచ్చిన విద్యా విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేసే విధంగా ఏపీ వైపు చూస్తున్నాయన్నారు. ఏపీ విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని అందుకు ఉదాహరణగా తల్లికి వందనం పథకమే అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో అంతమందికి వారి తల్లి ఖాతాలో రూ.15000 లు తల్లికి వందనం ద్వారా ప్రభుత్వం డబ్బులు జమ చేస్తోందని పేర్కొన్నారు. తల్లికి వందనం ఎంతో గొప్ప పథకమని రాష్ట్రంలో సుమారు 67 లక్షల మంది పిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 8700 కోట్లు ఈ పథకం ద్వారా పిల్లల తల్లి ఖాతాలో డబ్బులు జమ చేస్తోందని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం 2 కార్యక్రమం తో రాష్ట్రంలోని 2.28 కోట్ల మంది ఈ యజ్ఞంలో భాగస్వాములయ్యారని తెలిపారు. సుమారు 75 లక్షల మంది విద్యార్థులు 3.32 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ,1.5 కోట్ల మంది తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యజ్ఞంలో భాగస్వాములయ్యారని , మరి ఏ రాష్ట్రం కూడా ఇంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టలేదని అన్నారు.

### సంక్షేమ పథకాలలో ఏపీ ప్రభుత్వం ముందడుగు...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వంలో పేదలకు ఇస్తున్న 3000 పెన్షన్ను అదనంగా 1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు ఒకే రోజులో సూర్యాస్తమయంలోపు 65 లక్షల కుటుంబాలకు సుమారు 4400 కోట్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. ఇది ఒక చరిత్రగా నిలిచిపోతుందన్నారు. అంతేకాకుండా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి ఏటా 15000 తల్లి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ప్రతి ఏటా దీపం పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తుందని తెలిపారు అతి త్వరలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రైతులకు అతి త్వరలో రైతు భరోసా వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు.

### అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను రెండు కళ్ళు లా భావించి అమలు చేస్తోందని తెలిపారు. పి ఫోర్ విధానంతో పేద కుటుంబాలను బంగారు కుటుంబాల తీర్చిదిద్దే ఎందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు అంతేకాకుండా రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు యువతకు స్కిల్ డెవలప్మెంట్ ,రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, పోలవరం నిర్మాణం అమరావతి రాజధాని నిర్మాణం హైకోర్టు నిర్మాణం రైల్వే జోన్ స్టీల్ ప్లాంట్ విశాఖ ఉక్కు కర్మాగారం అభివృద్ధికి ముఖ్యమంత్రి ఒకవైపు కృషి చేస్తూనే మరోవైపు వెనుకబడిన రాయలసీమ ప్రాంతాలకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను అందించే బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి బంగారు బాటలో ఏపీని నడిపిస్తున్నారని కొనియాడారు. ఇది నేను ఎంతో గర్వంగా చెబుతున్నానని ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్ర వైపు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా మీ నాయకత్వంలో తనకు చిన్నవయసులోనే ఎంతో నమ్మకంతో పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలుగా పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగా టిడిపి అధినేతగా మీకు మా పల్లె కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అదేవిధంగా మీ నాయకత్వంలో మీ సహాయ సహకారాలతో ఈ పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రసంగంపై రాష్ట్ర యువ

# త్వరలో రెండో విడత 'తల్లికి వందనం' అమలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే 'కూటమి' లక్ష్యం
క్రమశిక్షణతో కూడిన విద్యే ముఖ్యం
ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు
ప్రభుత్వ స్కూళ్ల ఎదుట అడ్మిషన్లు పూర్తయ్యాయనే
బోర్డులు దర్శనం
మంత్రి లోకేశ్ నిర్ణయాలతో విద్యా వ్యవస్థలో సత్ఫలితాలు
మొక్కల పెంపకంపై విద్యార్థులకు
గ్రీన్ పాస్ పోర్టులు : మంత్రి సవిత
పెనుకొండ ప్రభుత్వ జూనియర్
కళాశాలలో మెగా పీటీఎం నిర్వహణ




పెనుకొండ : ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. మెగా పీటీఎం 2.0 సమావేశాన్ని పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆరోగ్యవంతమైన, జ్ఞానవంతమైన సమాజం కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దీనిలో భాగంగా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశామన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం పథకం అమలు చేయబోతున్నామని, ఒకటో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరిన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో తల్లికి వందనం నిధులు జమ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,94,774 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశామని, ఆ కిట్లలో రూ.2,500ల విలువ గల మూడు యూనిఫాం దుస్తులు, బూట్లు, బెల్ట్, పాఠ్య, నోటు పుస్తకాలు, డిక్షనరీ ఉన్నాయని మంత్రి సవిత తెలిపారు.

### రికార్డు స్థాయిలో మెగా పీటీఎం 2.0 నిర్వహణ

రికార్డు స్థాయిలో 61 వేల ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో రెండు కోట్ల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మెగా పీటీఎం 2.0 నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బడుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మెగా పీటీఎం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రగతి, అభ్యాసన సామర్థ్యాల పెంపుపైనా ఈ సమావేశంలో చర్చిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, గురువులు, మహిళలు, తోటివారి పట్ల ఎలా మెలగాలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు.

### పిల్లలను డ్రగ్స్ కు దూరంగా ఉంచండి

విద్య ఎంత ముఖ్యమో క్రమశిక్షణ అంతకంటే ప్రధానమని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రస్తుతం డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యమవుతోందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోజూ రెండు మూడు గంటల పాటు తల్లిదండ్రులు తమ పిల్లలతో గడపాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైన మేరకు మాత్రమే టెక్నాలజీ వాడుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

### ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ ఫలితాలు

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో క్వాలిఫైడ్ టీచర్లతో బోధన చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్లు పూర్తయ్యాయనే బోర్డులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థుల కంటే, గత మార్చిలో నిర్వహించిన టెన్త్, ఇంటర్ లో కూడా ఎంజేపీ, కస్తూర్బా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. ప్రభుత్వమందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలని మంత్రి సవిత సూచించారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరుకు తీసుకురావాలన్నారు.

### విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు

విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ... ప్రతి విద్యార్థి చేత తమ తల్లి పేరు మీద మొక్క నాటిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందుకోసం విద్యార్థులు గ్రీన్ పాస్ పోర్టులు అందజేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి తాము నాటిన మొక్కను మూడేళ్ల పాటు సంరక్షించాల్సి ఉంటుందన్నారు. పెళ్లి రోజు, పుట్టిన రోజు... ఇలా ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మొక్కలు నాటే అలవాటు అందరూ చేసుకోవాలన్నారు.

### ఆర్థిక, ఆరోగ్య భద్రత కూడిన నాణ్యమైన విద్యే లక్ష్యం

పేద, ధనిక తేడా లేకుండా అందరికీ విద్య అనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఆర్థిక, ఆరోగ్య భద్రత కూడిన నాణ్యమైన విద్య అందించాలని మంత్రి లోకేశ్ నిర్ణయించారన్నారు. బిడ్డలు చదువు తల్లులకు భారం కాకుడదనే ఉద్దేశంతో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశారన్నారు. విద్యార్థుల కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. డ్రాపౌట్లు ఉండకూడదనే లక్ష్యంతో మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చారని మంత్రి సవిత తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లులతో మంత్రి సవిత ముచ్చటించారు. విద్యార్థులు తమ తల్లుల దగ్గర దీవెనలు పొందారు. నెల రోజుల విద్యార్థుల ప్రగతికి సంబంధించిన ప్రొగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు ఉపాధ్యాయ సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర పాఠశాల అధ్యాపక సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగ్గురు దేవుళ్లను కలిపి మెగా పీటీఎంని నిర్వహించుకున్నాం

ఇలాంటి ఆలోచన చేసిన మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదములు
ధర్మవరంలో జరిగిన మెగా పీటీఎం2.0లో పరిటాల శ్రీరామ్
మీవిజయమే - తల్లిదండ్రులు, ఉపాధ్యాయల విజయం
చదువుతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమన్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం : మాతృదేవోభవా, పితృదేవోభవా, ఆచార్యదేవోభవా అని పలికే ముగ్గురు దేవుళ్లను ఒక్క చోట చేర్చాలా మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించే ఆలోచన చేసిన మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అంటూ.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని గుట్టకిందపల్లిలో ఉన్న మోడల్ స్కూల్లో జరిగిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఆప్యాయంగా పలకరించారు. స్వయంగా తల్లిదండ్రులకు పాదపూజ చేసే కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. అలాగే పాఠశాలలో తరగతి గదులన్నీ పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి అక్కడ సౌకర్యాల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సిఐ నాగేంద్రప్రసాద్, ఎంఈఓ ఇతర టిడిపి నాయకులు స్థానిక పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి వారికి గ్రీన్ పాస్ పోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా మన భవిష్యత్తు గురించి ఆలోచించేది, మనం బాగుండాలని కోరుకునేది, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. ఒకప్పుడు పాఠశాలకు వెళ్లాలంటే నాలుగైదు కిలోమీటర్లు నడిచి వెళ్లే వారని.. కానీ ఇప్పుడు మన వద్దకే పాఠశాలలు వచ్చాయన్నారు. ఈ జనరేషన్ లో పుట్టడం ఒక అదృష్టంగా భావించాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లల్ని ఉన్నత శిఖరాలు చేర్చేందుకు చాలా కష్టపడుతుంటారని... అయితే వారు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఇతర ఉన్నతరంగాల్లో ఉండటం కంటే.. మంచి విలువలతో కూడిన మానవత్వం కలిగిన మనుషులుగా సమాజంలో ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. విలువలు లేని విద్య సమాజానికి మంచిది కాదన్నారు. గతంలో సెల్ ఫోన్లు లేని కాలంలో కూడా తాము చదువుకున్నామని.. ఇప్పుడు ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తెచ్చారన్నారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్, మేనేజ్మెంట్ స్కిల్స్ వంటి వాటితో కరికులం రూపొందించారంటే.. ఇందులో మంత్రి నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాలన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యా కానుక కిట్లు అందజేశారని.. అలాంటి మహనీయుల గురించి తెలుసుకునే అవకాశం ఈ విధంగా కల్పించారన్నారు. పిల్లలు ఎదిగే క్రమంలో చాలా ఇబ్బందులు పడుతుంటారని... వాటిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. పిల్లలకు కూడా గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ గురించి ఖచ్చితంగా తెలియజేయాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలతో సన్నిహితంగా లేకపోతే వారి మనసులో ఏముంది వారి ప్రవర్తన ఎలా ఉందన్నది తెలుసుకోలేరన్నారు. ఈ క్రమంలో ఏదైనా జరగరానిది.. జరిగితే ఆ తర్వాత అందరం బాధపడాల్సి



ఉంటుందన్నారు. పిల్లల మానసిక పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు వారితో మాట్లాడుతూ తెలుసుకోవాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులను గౌరవించే సంస్కృతి చిన్నప్పటి నుంచే ఉండాలన్నారు. వారికి పాద నమస్కారం చేయడమన్నది చాలా ముఖ్యమని.. వారి ఆశీస్సులు ఉంటేనే మనం ఏదైనా సాధించగలమన్నారు. ప్రస్తుతం తల్లి పేరుతో ఇస్తున్న మొక్కను మన అమ్మలాగా చూసుకోవాలని శ్రీరామ్ సూచించారు ఇందుకు సంబంధించిన వివరాలన్నీ గ్రీన్ పాస్ పోర్ట్ బుక్ లో ఉంటాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో మనం కూడా భాగం కావాలన్న ఉద్దేశ్యంతోనే ఈకార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్



రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లిమహేశ్ చౌదరి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, సిఐ నాగేంద్రప్రసాద్ ,నాయకులు పణికుమార్,భీమనేని ప్రసాదానాయుడు, సంధా రాఘవ, కొత్తపేట ఆది,వంటరమేష్, నాగూర్ హుస్సేన్,మాదవరెడ్డి, రాళ్లపల్లి షరీఫ్,అత్తార్ రహీం, బొట్టు కృష్ణ,జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి, కిరోసిన్ ఫోతలయ్య ,గిరక నాగేంద్ర , కత్తుల బాబ్జీ ,చిగిచెర్ల అరవింద్ రెడ్డి ,పల్లపు రవీంద్ర ,పల్లపు శివశంకర్ ,అంబటి సనత్ ,చింతపులుసు పెద్దన్న,అశోక్,

# బాగా చదివి మీ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురండి

చదివే బాధ్యత మీది..

ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది

ఆడపిల్లల జోలికి వస్తే తిరగబడండి..

అండగా నేనుంటాను

రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన మెగా

పీటీఎంలో పరిటాల సునీత

ఆహ్లాదకర వాతావరణంలో సాగిన

తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం


కొందరు గైర్హాజరు కావడంపై, పాఠశాలల్లో

నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం




రాప్తాడు : ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం.. వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమాలు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరిగాయి. కనగానపల్లి మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, రామగిరి మండల కేంద్రంలోని ఏ.పీ.మోడల్ పాఠశాల %చ% జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఆమెకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఉన్న పరిస్థితులన్నీ పరిశీలించారు. ఆతర్వాత విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంత మంది పిల్లల తల్లిదండ్రులు వచ్చారన్నది ఆరా తీశారు. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అలాగే రామగిరి మోడల్ స్కూల్ లో వాటర్ ప్లాంట్ లేదని చెప్పగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సీసీ రోడ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. టగ్ ఆఫ్ వార్ లో ఎమ్మెల్యే సునీత తాడు లాగుతూ అందర్ని ఉత్సాహపరిచారు. పాఠశాల, కళాశాల టాపర్స్ కి 5వేల నుంచి 2వేల వరకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆటల పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు మొక్కలతో పాటు గ్రీన్ పాస్ పోస్టులను కూడా అందజేశారు. కనగానపల్లి కేజీబీవీలో ఉన్న పరిస్థితులపై ఎమ్మెల్యే సునీత ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పిల్లల్లో క్రమశిక్షణ తక్కువగా ఉందని.. ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని చెప్పినా.. పట్టించుకోలేదన్నారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదని.. ఇక్కడున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది కూడా ఉండదన్నారు. మరోవైపు తల్లిదండ్రుల సమావేశం ఉందని ముందస్తుగానే సమాచారం ఇచ్చినా కొందరు హాజరు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఏడాదిలో ఒక్క రోజు కేటాయించలేరా అని ప్రశ్నించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పిల్లలు ఎలా చదువుతున్నారు, వారి నడవడిక ఎలా ఉంది, వారు ఎందులో రాణిస్తున్నారు ఇలాంటి విషయాలు తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ మీట్ పెట్టారన్నారు. ఇక్కడ ఎవైనా లోపాలు ఉంటే తెలుసుకోవచ్చని.. మీ పిల్లలను కూడా మార్చే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 13వేల చొప్పున సాయం అందించారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కానుక కిట్లు కూడా అందజేశామన్నారు. అదే గత ప్రభుత్వంలో అన్నింటిపై జగన్ ఫోటో పెట్టుకుని రాజకీయం చేశారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న లక్ష్యంతోనే మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని డొక్కా సీతమ్మ పేరుతో సన్న బియ్యంతోనే భోజనం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. మీ ధ్యాస చదువు, ఆటల మీద తప్ప మరే ఇతర వాటిపై ఉండకూదన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని.. మీతో ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే పాదరక్షలతోనే సమాధానం చెప్పాలని.. మీకు అండగా నేనుంటానన్నారు. రామగిరి మండలంలో ఇలాంటి ఒక సంఘటన జరిగితే వైసీపీ నాయకులు ఆ కుటుంబం గురించి గుచ్చి గుచ్చి చెబుతూ హింసించారన్నారు. అందుకే ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి మీద నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కష్టపడి చదవడం మీ బాధ్యత అయితే.. మీరు చదివిన చదువులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మాది అన్నారు. ఇందులో భాగంగానే రాప్తాడు ప్రాంతంలో రేమాండ్ పరిశ్రమ తీసుకొచ్చామని.. మండలానికి ఒకటి ఇలాంటివి తీసుకొస్తామన్నారు. విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...







# రైతులే దేశానికి బలం

మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలి

53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437

కోట్ల బ్యాంకు లింకేజ్ పంపిణీ

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



పుట్టపర్తి, : రైతులే దేశానికి బలమని.. మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.గురువారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ..రైతులే దేశానికి బలం అని నలుమూలలకూ ఆహారం అందించే బంధంలాంటి రైతు సమాజం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు.ఇక్కడ జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఇది దేశానికి ఆదర్శంగా మారుతుంది" అని మంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చని, దీనివల్ల చిన్న రైతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు.మహిళా సంఘాల సాధికారతపై మాట్లాడుతూ, మన సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతున్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా, గౌరవంగా జీవించేందుకు ముందడుగు వేస్తున్నారు. పేదరికం నుంచి బయటపడుతూ, సమాజంలో తలెత్తి నిలవాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు. ఇది ఎంతో అభినందనీయం అని తెలిపారు.తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన "లాడ్లీ బహనా యోజన"ను గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు నేను ప్రాధాన్యం ఇస్తాను. రైతుల సేవ చేయడం అంటే నాకు భగవంతుని సేవ లాంటిది అని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా పుట్టపర్తి, అనంతపురం.. ఉమ్మడి జిల్లాలకు చెందిన 53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437.09 కోట్ల బ్యాంకు లింకేజ్ చెక్కును అందించారు.అంతకు ముందు పెడబల్లి గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన మిశ్రమ పంటను పరిశీలించారు. అలాగే వర్షాభావం వల్ల ఎండిన పంటలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ముందుగా ఎస్ హెచ్ జి మహిళల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది,ఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్,భారత ప్రభుత్వ రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పేర్ని దేవి, రాష్ట్ర సెర్ప్ సీ.ఈ.ఓ వి.కరుణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు అగ్రికల్చర్ ,మార్కెటింగ్ , సహకార సంస్థ చైర్మన్ టి. విజయ్ కుమార్, డిఆర్డీఏ పీడి నర్సయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి....

పి - 4 మోడల్ సర్వే

పకడ్బందీగా చేపట్టాలి...

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్

కుమార్. వి. ఐఏఎస్




అనంతపురం : జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించి వ్యాధులను ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐఏఎస్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల కార్యదర్శిలతో స్వర్ణాంధ్ర పి4, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ సీజనల్ వ్యాధుల జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డెంగు డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్త దినపత్రికల్లో వచ్చే వార్తలపై ఆయా శాఖల అధికారులు స్పందించి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వే పై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పేదరికంతో మగ్గుతున్న కుటుంబాలను బంగారు కుటుంబాలుగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నందున మార్గదర్శకాలకు అనుగుణంగా కుటుంబాల ఎంపికను వీలైనంత త్వరగా గుర్తించి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు హిట్ అండ్ రన్ చట్టం యొక్క ప్రాధాన్యత పై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రహదారి భద్రత విధానమును పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జవాబు దారి తనంతో బాధితులకు న్యాయం మరియు బాధ్యతారహిత డ్రైవింగ్ ను నిరోధించడం వంటి అంశాలలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని

# సందర్శించిన మంత్రి లోకేష్



సీఎం చంద్రబాబుతో కలిసి శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న మంత్రి

పుట్టపర్తి : కొత్తచెరువులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం 2.0 అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని సందర్శించారు. సాయికుల్వంత్ మందిరంలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో కలిసి దర్శించుకున్నారు. ప్రార్థనలు చేశారు. అనంతరం ఓంకార్ మందిరంలో కొద్దిసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తో పాటు మంత్రి కె.అచ్చెన్నాయుడు, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శాంతిభవన్ అతిథిగృహంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను మంత్రి లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి మారుతీనగర్ లోని బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

నగరంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బాబా కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్ష

అనంతపురం :గురుపౌర్ణమి సందర్భంగా అనంతపురంలోని పలు ఆలయాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి మారుతీనగర్ లోని షిరిడి బాబా ఆలయానికి వెళ్లారు. అలాగే 3వ రోడ్డు, వేమన టెలిఫోన్ భవన్ వద్ద బాబా ఆలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా అర్చనలు, పూజా కార్యక్రమాలు చేశారు. బాబా దర్శనం అనంతరం పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శ్రీ శిరిడీ సాయి నాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. బాబా కృపా కటాక్షాలతో నగరాభివృద్ధి జరగాలని కోరుకున్నారు.



# పేద విద్యార్థుల అభ్యుదయం కోసం సామగ్రి వితరణ.

మడకం చౌడయ్య జ్ఞాపకార్థం 12 సంవత్సరాలుగా

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ.

సుందరయ్య నగర్ ప్రైమరీ పాఠశాలలో 12 సంవత్సరాలుగా

విలేకరి భాను సహకారంతో కార్యక్రమాలు.

పాఠశాల హెడ్మాస్టర్ షర్ఫుద్దీన్.



ధర్మవరం : ధర్మవరం పట్టణంలోని సుందరయ్య నగర్ లో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల యందు మెగా పిటిఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేయడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ షర్ఫుద్దీన్ తెలియజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు దాతలు మరియు విలేఖరి భాను మాట్లాడుతూ..... సుందరయ్య నగర్ ప్రైమెరీ పాఠశాల యందు ప్రతి విద్యార్థికి గత 12 సంవత్సరాలుగా కీర్తిశేషులు మడకం చౌడయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మడకం చందు విద్యార్థులకు కావలసిన సామగ్రినంత ప్రతి సంవత్సరం అందిస్తున్నారన్నారు. గురువారం మెగా పేరెంట్స్ డే సందర్భంగా దాదాపు 500 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, స్కేలు, పలకలు తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు అందజేయడం చాలా సంతోషకరం అన్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ.... ఈ కార్యక్రమానికి విలేకరి భాను సహాయ సహకారాలు పాఠశాలకు అందిస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిమ్మలకుంట పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దళవాయి చలపతిరావు

# గౌరవపూర్వకంగా కలిసిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం.ˉ :తోలుబొమ్మల కళకు జీవం నింపిన నిమ్మలకుంట కళాకారుడు చలపతిరావు ను ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటిచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తోలుబొమ్మలాటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటాయని వారు స్పష్టం చేశారు. తోలుబొమ్మల కళకు నిజంగా చలపతిరావు జీవం నింపడం జరిగిందని, నేడు దేశ స్థాయిలో వారు గుర్తింపబడటం మన ధర్మవరానికే గర్వకారణం అని తెలిపారు ఆయన జీవితంలో తోలుబొమ్మల కళను కాపాడేందుకు చేసిన సేవలను కొనియాడారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామం గా గుర్తిస్తూ, చలపతిరావు ని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తించారు. దళవాయి చలపతిరావు అంతరిక్షాన్నే ఆకట్టుకునే కళ%-%అత్యంత ప్రాచీనమైన, అపురూపమైన తోలుబొమ్మలాటను సమర్పణతో ముందుకు తీసుకువచ్చిన మహోన్నత కళాకారుడు అని వారు కొనియాడారు.ఆయన జీవితంలో చాలామంది కళాకారులకు ప్రేరణగా నిలిచారు. చేతితో తయారుచేసే తోలుబొమ్మల తయారీ, ప్రదర్శనలు నిర్వహించడం, తదుపరి తరం కళాకారులకు శిక్షణ ఇవ్వడం తదితర రంగాలలో ఆయన చూపిన అంకితభావం అద్భుతమైంది అని తెలిపారు. దళవాయి చలపతిరావు ఒక కళాకారుడే కాదు %-% మన సంస్కృతికి వారసుడు, భవిష్యత్ తరాల కోసం సజీవంగా ఉంచే బ్రాండ్ అంబాసిడర్. ఆయన వంటి వారు మన మట్టికి గర్వకారణం. ఈ కళను ప్రోత్సహించడం, అలాంటి కళాకారులకు మద్దతు ఇవ్వడం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కట్టుబాటు, అని తెలిపారు. ప్రత్యేకంగా మంత్రివర్యులు హైలైట్ చేసిన అంశాలు: నిమ్మలకుంట గ్రామాన్ని తోలుబొమ్మల గ్రామం గా గుర్తు చేస్తూ, దళవాయి గారిని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తింపు ప్రభుత్వ ప్రోత్సాహంతో సాంప్రదాయ కళలను కాపాడేందుకు కృషి చేస్తామన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, గోనుగుంట్ల భూషణ, ఓబులేష్, నబి రసూల్, శ్యామ్ రావు, గిర్రాజు నగేష్, రాజారెడ్డి, రాజు, లక్ష్మీనారాయణ, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు, యువతకు ఉపయోగపడేలా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

పుట్టపర్తి విమానాశ్రయంలో కేంద్ర మంత్రికి దగ్గుపాటిని పరిచయం చేసిన మంత్రి నారా లోకేష్

అనంతపురం యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

మంత్రి నారా లోకేష్ కు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం : అనంతపురం జిల్లాలో రైతులకు, యువతకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్రమంత్రి పుట్టపర్తికి వచ్చారు. అదే సమయంలో మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ కొత్తచెరువుకు వచ్చారు. ఈ ఇద్దరు మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టపర్తి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కువమంది నిరుద్యోగ యువత ఉన్నారని వారికి ఉద్యోగాలు కల్పించేలా వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కువగా పండ్ల తోటలు, వేరుశనగ, మిర్చి, టమోటా వంటి పంటలు సాగవుతున్నాయని వీటికి అనుబంధంగా ఉండే పరిశ్రమలు ఏవైనా ఏర్పాటు చేస్తే ఇటు రైతులకు అటు యువతకు ఉపయోగపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇద్దరు మంత్రులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీడ్కోలు పలికారు.

# 50 శాతం సుంకాలతో బ్రెజిల్‌పై

# అమెరికా రివెంజ్ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన బ్రెజిల్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు...రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా. ట్రంప్ రాజా తలచుకుంటే సుంకాలకు కరువా. టారిఫ్‌ల కొరడాతో ఛెళ్లుఛెళ్లుమని బాదేస్తున్న అమెరికా అధ్యక్షుడు.. బ్రెజిల్‌కి బంపరాఫర్ ఇచ్చారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమిచ్చిన ఆ దేశంపై 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. మీటింగ్ పెట్టినందుకు, తనను తిట్టినందుకు పన్నులేశారంటే బాగోదుగా.. అందుకే మరో సాకు వెతుక్కున్నారు ట్రంప్.నవ్విపోదురుగాక అన్నట్లే ఉంది ట్రంప్ వ్యవహారం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోని వేధిస్తున్నారనే ఆరోపణలతో ఆ దేశంపై 50 శాతం సుంకం విధించారు. ఈమధ్యే అమెరికా విధానాలను వ్యతిరేకించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం అదనపు సుంకం విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. దీనికి బ్రెజిల్ ప్రెసిడెంట్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. ఈ ప్రపంచానికి చక్రవర్తి అవసరం లేదంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా గట్టి కౌంటర్ ఇచ్చారు. దీంతో ట్రంప్ ఇగో హర్ట్ అయింది.బ్రెజిల్‌పై విధించిన 50 శాతం



సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. స్వేచ్ఛా ఎన్నికలపై బ్రెజిల్ దాడులు చేస్తోందని ఆరోపించిన ట్రంప్.. దీనికి ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. బోల్సోనారోపై జరుగుతున్న విచారణని నిలిపివేయాలని డిమాండ్‌చేశారు. బ్రెజిల్ వాణిజ్య విధానాలపై ఎంక్వయిరీ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అయితే కెనడా తర్వాత అమెరికాకు అతిపెద్ద ఉక్కు ఎగుమతిదారుగా ఉన్న బ్రెజిల్.. ట్రంప్ చర్యలను చట్టపరంగానే ఎదుర్కుంటామంటోంది. మరోవైపు.. బ్రెజిల్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం బోల్సోనారోకు మద్దతు ప్రకటించింది. బోల్సోనారో, ఆయన కుటుంబసభ్యులు అమెరికాకు బలమైన భాగస్వాములని ఓ ప్రకటన విడుదల చేసింది. వారిపై, ఆయన అనుచరులపై జరుగుతున్న రాజకీయ హింస సిగ్గు చేటని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను అగౌరవప రచడమేనని విమర్శించింది. దీన్ని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రకటనపై విచారణకు రావాలని యూఎస్ రాయబారిని ఆదేశించింది. 2020లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో బోల్సోనారో ఓడిపోయారు. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మాజీ అధ్యక్షుడితో పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. అక్కడి సుప్రీంకోర్టు ప్యానెల్‌లో జరుగుతున్న విచారణలో కుట్ర నిజమని తేలితే శిక్ష పడుతుంది. మరిన్ని అంతర్జాతీయ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# తగ్గుతున్న బంగారం ధరలు..

# ఇంకా పెరుగుతాయా? తగ్గుతాయా? తులం ధర ఎంత?

ప్రపంచ వ్యాపార చర్చలు, భారతదేశ భవిష్యత్ వ్యాపార దిశ, బంగారం ధరల మార్పులపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు..బంగారం ధరలు పతనమవుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో పెరుగుతున్న పసిడి.. గురువారం స్వల్పంగా తగ్గింది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) వెబ్‌సైట్ ప్రకారం.. గురువారం ఉదయం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.98,170 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.89,990 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి కూడా స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో ధర రూ.1,09,900 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,170 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.89,990 వద్ద ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,320 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,140 వద్ద ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,170 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.89,990 వద్ద ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,170



రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.89,990 వద్ద ఉంది.బంగారం ధర డాలర్లలో వర్తకం చేస్తారు. అందుకే డాలర్ పెరుగుదల సాధారణంగా ఇతర కరెన్సీలతో కొనుగోలుదారులకు బంగారం ఖరీదైనదిగా మారుతుంది. ఇది డిమాండ్ విలువైన లోహం ధర తగ్గడానికి దారితీస్తుందిబంగారం ధరలు ఎలా ఉంటాయి?ప్రస్తుతం బంగారం ధరలు పడిపోతున్నా.. మళ్లీ పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తగ్గుతున్న బంగారం ధరలు స్వల్పకాలికమేనని అంటున్నారు. భారత మార్కెట్ లో బంగారం ధరలు రాబోయే రోజుల్లో 99 వేల నుంచి లక్ష రూపాయల మధ్య స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొంత మంది నిపుణులు 95 నుంచి ఒక లక్ష రూపాయల మధ్యగా బంగారం ధరలు స్థిరప డవచ్చని పేర్కొంటున్నారు. ట్రంప్ నినాదాల నేపథ్యంలో ప్రపంచ వ్యాపార చర్చలు, భారతదేశ భవిష్యత్ వ్యాపార దిశ, బంగారం ధరల మార్పులపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. నోట్: పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. అందుకే కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవడం మంచిది. ఎందుకంటే రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

# డిజిటల్ బంగారంతో లాభాల పంట..ఈటీఎఫ్‌లతో అనేక ప్రయోజనాలు

భారతీయులకు బంగారమంటే మక్కువ చాలా ఎక్కువ. దాన్ని కొనుగోలు చేయడానికి ఎప్పుడూ ఇష్టపడతారు. ఇంట్లో జరుపుకొనే ఏ కార్యక్రమంలో అయినా బంగారానికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ప్రజలు తమ పొదుపులో ఎక్కువ భాగాన్ని దీన్ని కొనుగోలు చేయడానికి వెచ్చిస్తారు. మన దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా బంగారానికి భారీ డిమాండ్ ఉంది. దీంతో ఆ లోహం ధర ఎప్పుడూ పెరుగుతూనే ఉంటోంది. ఈ నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్ లు అంటే ఏమిటి, వాటిలో ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకుందాం.బంగారం ధర కొన్ని నెలలుగా గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.98,840కి చేరుకుంది. దీంతో బంగారంపై పెట్టుబడి పెట్టడానికి అందరూ ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా డబ్బులు తీసుకుని బంగారాన్ని ఆభరణాల రూపంలో కొనుగోలు చేస్తాం. ఈ విధానంలో మన వద్ద భౌతికంగా బంగారం ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్ లు అంటే డిజిటల్ రూపంలో బంగారాన్ని కొనడం. ఈ విధానంలో మన చేతిలో భౌతికంగా బంగారం ఉండదు. కానీ డిజిటల్ రూపంలో ఉంటుంది. అవసరమైనప్పుడు దాన్ని విక్రయించవచ్చు.గోల్డ్ బెంచ్ మార్క్ ట్రేటెడ్ పథకాలనే గోల్డ్ బీఈఎస్ లు (ఈటీఎఫ్ లు) అంటారు. వీటిని ట్రేడింగ్ రోజుల్లో మార్కెట్ సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), బీఎస్ఈలలో కొనుగోలు చేయవచ్చు. ఒక గోల్డ్ బీఈఎస్ యూనిట్ విలువ 99.5 శాతం స్వచ్ఛత కలిగిన 0.01 గ్రాముల బంగారానికి సమానం. డిమెటీరియలైజ్డ్ లేదా డిజిటల్ రూపంలో ఇవి అందుబాటులో ఉంటాయి. పెట్టుబడిదారులు వీటిని కొనుగోలు చేసుకోని తమ ఖాతాలో ఉంచుకోవచ్చు. ధర పెరిగినప్పుడు, డబ్బులు అవసరమైనప్పుడు విక్రయించుకునే అవకాశం ఉంటుంది.కంపెనీ స్టాక్ ల మాదిరిగానే గోల్డ్




ఈటీఎఫ్ లను మార్కెట్ సమయంలో ట్రేడింగ్ చేయవచ్చు. దీని కోసం పెట్టుబడిదారులకు డీమ్యాట్ ఖాతా అవసరం. ఒక్క బీఈఎస్ ఈటీఎఫ్ యూనిట్ ను కొనుగోలు చేసినప్పుడు, మీరు 99.5 శాతం స్వచ్ఛత కలిగిన 0.01 గ్రాముల బంగారంలో పెట్టుబడి పెట్టినట్టు అవుతుంది. యూనిట్లు డిజిటల్ రూపంలో ఖాతాలో జమఅవుతాయి. వాటిని అమ్మకం, కొనడం చేయవచ్చు. దీని వల్ల మరో ఉపయోగం ఏమిటంటే దొంగల భయం ఉండదు. భౌతికంగా బంగారం ఇంటిలో ఉంటే దొంగలు చోరీ చేస్తారనే భయం ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్ లతో నిశ్చింతంగా ఉండొచ్చు. ఖాతాలోని యూనిట్లను ఎవ్వరూ దొంగిలించలేదు.గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ ను ట్రేడింగ్ సమయంలో చాలా సులభంగా అమ్మకం, కొనడం చేయవచ్చు. వీటిలో బ్రోకరేజీ రుసుము చాలా తక్కువగా ఉంటుంది. ప్రవేశానికి రుసుం, వెళ్లేటప్పుడు చార్జీలు ఉండవు.ఇంటిలోని బంగారాన్ని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. దాని ఏటా చార్జీలు చెల్లించాలి. డిజిటల్ రూపంలో బంగారానికి ఎలాంటి అదనపు రుసులు చెల్లించనవసరం లేదు.డీమ్యాట్ ఖాతాలో డిజిటల్ రూపంలో బంగారం యూనిట్లను దాచుకోవచ్చు. మార్కెట్ లో ధర పెరిగినప్పుడు విక్రయించుకోవచ్చు. ట్రేడింగ్ సమయంలో ఎప్పుడైనా లావాదేవీలు చేయవచ్చు. యూనిట్లను దాచుకున్నందుకు ఎలాంటి చార్జీలు ఉండవు.దుకాణంలో బంగారు ఆభరణాన్ని కొనుగోలు చేయాలంటే కనీసం రూ.పది వేలకు పైగా పెట్టుబడి పెట్టాలి. గోల్డ్ ఈటీఎఫ్ లలో సుమారు 500 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. దానికి సమాన విలువ కలిగిన బంగారాన్ని మీ ఖాతాలో జమ చేస్తారు.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

# ఇప్పుడు 8 గంటలకు ముందుగానే..

# తుది చార్ట్ కూడా ఉంటుందని తెలుసా? ఎంత సమయానికి ముందుగా..

రైళ్ల చార్ట్‌ను 8 గంటల ముందుగానే సిద్ధం చేయాలని సూచనలు జారీ చేసింది రైల్వే. కానీ తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ కోటాలో ఎటువంటి మార్పు చేయలేదు. ఈ విధంగా చార్ట్ సిద్ధం చేయబడి ఆ రైలులో తత్కాల్..ఇటీవల భారతీయ రైల్వే చార్ట్ తయారీ సమయాన్ని మార్చింది. గతంలో రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు దీనిని తయారు చేసేవారు. కానీ ఇప్పుడు దీనిని ఎనిమిది గంటల ముందు తయారు చేస్తున్నారు. తద్వారా కన్ఫర్మ్ చేసిన సీట్లు పొందని వారు సకాలంలో ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించవచ్చు. కానీ రైళ్లలో మరొక చార్ట్ తయారు అవుతుందని మీకు తెలుసా..? ఈ చార్ట్ ఎవరి కోసం తయారు చేస్తారు.. ఏ రైళ్లలో ఉపయోగిస్తారు? మీరు ఈ రైళ్లలో టిక్కెట్లు కూడా బుక్ చేసుకోగలరా? తెలుసుకుందాం.ఇది కూడా చదవండి: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన ఆ ప్రభుత్వం!ఈ సందర్భంగా రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. అన్ని రైళ్లలో ఎనిమిది గంటల ముందుగానే చార్టులను తయారు చేయడం ప్రారంభించామని, అయితే ఈ చార్ట్ కాకుండా, రైలు బయలుదేరే అరగంట ముందు మాత్రమే మరొక చార్ట్ తయారు చేస్తామని చెప్పారు. దీని తరువాత తుది చార్ట్ జారీ అవుతుంది.దిలీప్ కుమార్ ప్రకారం.. చివరి క్షణం వరకు సీట్లు ఖాళీగా ఉన్న రైళ్ల కోసం ఈ చార్ట్ తయారు చేయనున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో ప్రజలు రిజర్వేషన్లు చేసుకుంటారు. అరగంట ముందు వరకు రిజర్వేషన్లు చేసుకోవచ్చు. రిజర్వేషన్లు అరగంట ముందు మూసివేసినా చార్ట్ తయారు అవుతుంది. ఇవి ప్రీమియం రైళ్ల నుండి మెయిల్ ఎక్స్‌ప్రెస్ వరకు ఏదైనా రైలు కావచ్చు.ఎవరు రిజర్వేషన్ చేసుకోవచ్చు:ఈ రైళ్లలో ఎవరైనా రిజర్వేషన్లు చేసుకోవచ్చు. సీటు ఖాళీగా ఉంటే చాలు. సాధారణంగా ప్రజలు ఏ నగరానికి వెళ్లే ప్రధాన రైళ్లలోనైనా రిజర్వేషన్లు చేసుకుంటారు. కానీ వారు ఇతర రైళ్ల వైపు దృష్టి పెట్టరు. చాలా సార్లు ఈ రైళ్లలో సీట్లు చివరి వరకు ఖాళీగా ఉంటాయి. ఈ రైళ్లలో సీట్లు చివరి వరకు ఖాళీగా ఉంటాయి. తదనుగుణంగా అరగంట ముందుగానే చార్ట్ తయారు చేస్తారు.జనరల్ క్లాస్ సీట్లు నిండిన తర్వాత కూడా ఇదే పద్ధతి:రైళ్ల చార్ట్‌ను 8 గంటల ముందుగానే సిద్ధం చేయాలని సూచనలు జారీ చేసింది రైల్వే. కానీ తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ కోటాలో ఎటువంటి మార్పు చేయలేదు. ఈ విధంగా చార్ట్ సిద్ధం చేయబడి ఆ రైలులో తత్కాల్ కోటాలో

## 8వ వేతన సంఘం..

## ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం అమలుతో జీతాలు, పెన్షన్లు 30-40 శాతం వరకు పెరగవచ్చు. 2026-27 నుండి అమలుకు అవకాశం ఉంది. ప్రభుత్వం దీనికి రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ పై పెరుగుదల ఆధారపడనుంది.కంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం అదిరిపోయే శుభవార్త అందించే సూచనలు కనిపిస్తున్నాయి. కమిషన్ నివేదిక అమలు తర్వాత ఉద్యోగుల జీతం, పెన్షనర్ల పెన్షన్ 30 నుండి 40 శాతం వరకు పెరగవచ్చు. ఈ పెరుగుదల 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి అమలులోకి రావచ్చు. దీనిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ. 1.8 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని సమాచారం. గతంలో 7వ వేతన సంఘం అమలు కోసం ప్రభుత్వం అదనంగా రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది.8వ వేతన సంఘం ఏర్పడిన తర్వాత నివేదికను సిద్ధం చేయడానికి వివిధ పార్టీలతో చర్చించడానికి సమయం పడుతుందని ఆంబిట్ క్యాపిటల్ తెలిపింది. 7వ వేతన సంఘం తన నివేదికను సమర్పించడానికి 18 నెలలు పట్టింది. అందుకే కొత్త వేతన సంఘం సిఫార్సులు ఆర్థిక సంవత్సరం 2027 నాటికి అమలులోకి వస్తాయని భావిస్తున్నారు. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ నిర్ణయించిన తర్వాత జీతం లెక్కించబడుతుందని నివేదిక పేర్కొంది.వేతన కమిషన్‌లో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ ద్వారా జీతం పెరుగుతుంది. చివరిసారి 7వ వేతన కమిషన్‌లో దీనిని 2.57గా నిర్ణయించారు. దీని ప్రకారం కనీస ప్రాథమిక వేతనం రూ.18 వేలుగా ఉంది. అయితే ప్రతిసారీ కొత్త కమిషన్ అమలు చేసినప్పుడు డీఏ సున్నాగా చేస్తారు. ఇది వాస్తవ జీతం పెరుగుదలను తగ్గిస్తుంది. ఈసారి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ చాలా బలంగా ఉంటుందని, దీని కారణంగా మొత్తం జీతంలో 30 నుండి 34 శాతం పెరుగుదల సాధ్యమవుతుందని ఆంబిట్ క్యాపిటల్ అంచనా వేసింది.జీతం, పెన్షన్ పెరుగుదల వినియోగం పెరుగుతుందని, ఇది %+ఐూ%లో 30 నుండి 50 బేసిస్ పాయింట్ల వృద్ధికి దారితీస్తుందని ఆంబిట్ క్యాపిటల్ విశ్వసిస్తోంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్, ఆటోమొబైల్, బీమా, %ఃూ=%, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొందవచ్చు. చివరిసారి 7వ వేతన సంఘం %ఖీ16 +ఐూ% వృద్ధికి దాదాపు 200 బేసిస్ పాయింట్లను అందించింది.8వ వేతన సంఘం అమలు తర్వాత పెన్షన్ నిధుల ద్వారా ఈక్విటీ మార్కెట్‌లో పెట్టుబడులు పెరగవచ్చని కూడా నివేదిక పేర్కొంది. ఏకీకృత పెన్షన్ పథకం %ఖీ%26 నుండి అమలు జరుగుతోంది. దీనిలో పెన్షన్ ఫండ్‌లో ప్రభుత్వ వాటా 14 శాతం నుండి 18.5 శాతానికి పెరుగుతుంది. ఇందులో 45 శాతం ఈక్విటీలో పెట్టుబడి పెడితే, మొత్తం పెట్టుబడి రూ.24,500 కోట్ల నుండి రూ.46,500 కోట్లకు పెరగవచ్చు.

## మీరు ఆధార్ అప్‌డేట్

## చేస్తున్నారా? ఈ 4డాక్యుమెంట్లు తప్పనిసరి.. కొత్త రూల్స్!




అలాంటి సమయంలో తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. అప్పుడు అప్‌డేట్ చేసుకోవడానికి వీలుంటుంది. అలాగే కొత్త ఆధార్ కార్డు తీసుకోవాలని అందుకు సంబంధించిన ప్రూఫ్ సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి ఆధార్‌ను అప్‌డేట్ చేసేందుకు అవసరమైన..ప్రస్తుతం ఆధార్ లేనిది ఏ పని జరగని పరిస్థితి ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో ఆధార్ కార్డు అనేది ముఖ్యమైన డాక్యుమెంట్‌గా మారింది. సిమ్ కార్డు నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పథకాల వరకు ప్రతిదానికి అవసరం అవుతుంది. అయితే చాలా మంది ఆధార్‌లో పేరు తప్పుగా ఉండటం, మొబైల్ నెంబర్, ఇంటి ఇంటిపేరు, అడ్రస్ తదితర వాటిని మార్చాల్సిన అవసరం వస్తుంటుంది. అలాంటి సమయంలో తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. అప్పుడు అప్‌డేట్ చేసుకోవడానికి వీలుంటుంది. అలాగే కొత్త ఆధార్ కార్డు తీసుకోవాలని అందుకు సంబంధించిన ప్రూఫ్ సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి ఆధార్‌ను అప్‌డేట్ చేసేందుకు అవసరమైన డాక్యుమెంట్ల కొత్త జాబితాను యూఐడీఏఐ (యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసింది.ఒకటి కన్నా ఎక్కువ ఆధార్ కార్డులు ఉండవచ్చా?ఒకరి పేరుపై ఒకటి కంటే ఎక్కువ ఆధార్ కార్డులు ఉన్నట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో మొదటి ఆధార్ నంబర్ మాత్రమే జనరేట్ అయి వ్యాలీడ్ అవుతుందని %ఖ×ణూ×% స్పష్టం చేసింది. మిగతా కార్డులు కూడా రద్దు అవుతాయని స్పష్టం చేసింది.ఇది కూడా చదవండి:: హెచ్‌డీఎఫ్‌సీ వినియోగదారులకు బిగ్ రిలీఫ్.. బ్యాంకు కీలక నిర్ణయం..!ఆధార్ కోసం 4 ముఖ్యమైన డాక్యుమెంట్లు ఇవే :ఐడెంటిటీ ప్రూఫ్: మీరు పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడీ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ సంస్థ జారీ చేసిన ఫొటో ఐడెంటిటీ కార్డు, %చీ=ఱ+ూ% జాబ్ కార్డ్, పెన్షనర్ గుర్తింపు కార్డు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం/మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకం కార్డు, ట్రాన్స్‌జెండర్ ఐడీ కార్డులను డాక్యుమెంట్లుగా చూపించి అప్‌డేట్ చేసుకోవచ్చు.అడ్రస్ ప్రూఫ్: అడ్రస్‌ను మార్చాలంటే దీని కోసం విద్యుత్, నీరు, గ్యాస్, ల్యాండ్‌లైన్ బిల్లు (3 నెలల కన్నా తక్కువ వయస్సు), బ్యాంక్ పాస్‌బుక్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రెంట్ అగ్రిమెంట్ (రిజిస్టర్డ్), పెన్షన్ డాక్యుమెంట్, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నివాస ధృవీకరణ పత్రాన్ని ఉపయోగించవచ్చు.బర్త్ సర్టిఫికేట్: పాఠశాల మార్క్ షీట్, పాస్‌పోర్ట్, డేట్ ఆఫ్ బర్త్‌తో పెన్షన్ డాక్యుమెంట్, పుట్టిన తేదీతో రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ధృవీకరణ పత్రాన్ని ఉపయోగించవచ్చు.ప్రూఫ్ ఆఫ్ రిలేషన్‌షిప్ (అవసరమైతే) :కొత్త నిబంధనల వల్ల ఎవరికి సమస్యలంటే? భారత పౌరులుఎన్నారైలు5 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలుదీర్ఘకాలిక వీసాపై భారత్‌లో నివసిస్తున్న విదేశీయులువిదేశీయులు కార్డుదారులు

## ఈ కారు ధర రూ.232 కోట్లు..

## ప్రపంచంలో ఈ ముగ్గురికి మాత్రమే ఉంది.. ప్రత్యేకతలు ఏంటి?

: రోల్స్ రాయిస్ కారు కేవలం ముగ్గురు వ్యక్తుల వద్ద మాత్రమే ఉందని నివేదికలు చెబుతున్నాయి. దాని ధర రూ. 232 కోట్లు. ప్రపంచంలోని అత్యంత ఖరీదైన కార్లలో ఒకటైన రోల్స్ రాయిస్ బోట్ టెయిల్. రోల్స్ రాయిస్ కారు.. లగ్జరీ కార్లంటే ఎవరికి ఇష్టం ఉండదు.. ఒక వ్యక్తి దగ్గర లగ్జరీ కారు లేకపోయినా, ఖరీదైన కార్ల గురించి తెలుసుకోవడం అతనికి చాలా ఇష్టం. ఇప్పుడు అత్యంత ఖరీదైన కారును తయారు చేసే కంపెనీ రోల్స్ రాయిస్ తప్ప మరే కంపెనీ లేదు. ఆ కంపెనీ కార్లపై అందరి దృష్టి ఉంటుంది. అందుకంటే ఆ కార్ల ప్రత్యేకత, ధర అందరిని ఆకర్షిస్తుంది.రోల్స్ రాయిస్ కారు కేవలం ముగ్గురు వ్యక్తుల వద్ద మాత్రమే ఉందని నివేదికలు చెబుతున్నాయి. దాని ధర రూ. 232 కోట్లు. ప్రపంచంలోని అత్యంత ఖరీదైన కార్లలో ఒకటైన రోల్స్ రాయిస్ బోట్ టెయిల్. రోల్స్ రాయిస్ బోట్ టెయిల్ ధర 28 మిలియన్ %ఖూణ% డాలర్లు.

# బ్రాండ్ అనే కేసీఆర్ పేరు పెట్టా






తాను పుట్టిపెరిగిన నేల. తనకు ఎత్తు పల్లాలు నేర్పిన నేల.. స్వరాష్ట్రంలో అతని కళ్లముందే పదేండ్లలో వందేండ్ల అభివృద్ధిని చూసిన నేల ఇది. ఈ తెలంగాణ వైభవంపై ఎప్పటికైనా ఒక అద్భుతమైన పాటను అందించాలనేది రాకింగ్ రాకేశ్ కోరిక. అది తన మొదటి సినిమాతోనే తీరిపోయింది. యూట్యూబ్ నుంచి సోషల్ మీడియా వేదికల వరకూ ఎక్కడ చూసినా 'పదగతులు స్వర జతులు.. పల్లవించిన నేల..' అన్న పాట ఉర్రూతలూగిస్తున్నది. ఈ పాట పుట్టినిల్లు 'కేసీఆర్' (కేశవ చంద్ర రమావత్) సినిమా అయితే, అందులో హీరో రాకేశ్. తక్కువ బడ్జెట్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు నిర్మాత కూడా అతనే. ఈ చిత్రంలోని పాటలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఊపేస్తున్నాయి. తెలంగాణలోని మారుమూల గిరిజన తండాలోని లంబాడా సంస్కృతి మేళవింపులు, భావోద్వేగాలు కలగలసిన ఈ చిత్రం నేడు విడుదలైంది. ఈ సందర్భంగా

### రాకింగ్ రాకేశ్ 'జిందగీ'తో పంచుకున్న కబుర్లు ఆయన మాటల్లోనే..

మాది వరంగల్. మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబం. మా అమ్మ వంటలు చేస్తుంటుంది. నాకు మిమిక్రీ అంటే చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉండేది. పదమూడో ఏట నుంచే మిమిక్రీ చేయడం ప్రారంభించాను. కాకతీయ యూనివర్సిటీలో మిమిక్రీలో డిప్లొమా చేశాను. అమ్మ కష్టం చూడలేక మధ్యలోనే చదువు మానేసి కళారంగం వైపు అడుగులు వేశాను. 2007లో హైదరాబాద్‌లో అడుగుపెట్టాను. ఒక చిన్న ఆఫీసులో బాయ్‌గా పనిచేస్తూ మిమిక్రీ ఆర్టిస్టుగా నా అదృష్టం పరీక్షించుకున్నాను. మొదటిసారిగా దూరదర్శన్‌లో 'నవ్వుల్ నవ్వుల్' కార్యక్రమంలో మిమిక్రీ చేశాను. వెంట్రిలాక్విజం కూడా చేసేవాణ్ని. 2008లో ఈటీవీలో 'ఆంధ్రావాలా', జెమినీలో 'నవ్వుల సవాల్' కార్యక్రమాల ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరయ్యాను. పుట్టినరోజు ఈవెంట్స్‌లోనూ పాల్గొనేవాణ్ని. అలా సంపాదించిన డబ్బులు అమ్మకు పంపుతుండేవాణ్ని.

### ధన్‌రాజ్ పరిచయంతో..

'ఆర్కే న్యూస్' చానెల్‌లో యాంకర్‌గా అవకాశం వచ్చింది. 'మా జూనియర్స్'లో 'వాగుడుకాయ' అనే షోలో వెంట్రిలాక్విజం ప్రదర్శించాను. ఆ సమయంలో కమెడియన్ ధన్‌రాజ్ అన్నతో పరిచయమైంది. తర్వాత నా జీవితమే మారిపోయింది. 2013లో 'జబర్దస్త్' మొదలైంది. అప్పుడు ధన్‌రాజ్ అన్న అదుర్స్ రఘు (రోలర్ రఘు)ని కలవమని చెప్పారు. రఘున్న టీమ్‌లోనే నాకు అవకాశం వచ్చింది. 13 ఎపిసోడ్ల తర్వాత ఆయన వెళ్లిపోయారు. మళ్లీ ఖాళీగా ఉన్న నన్ను ధన్‌రాజ్ అన్న చేరదీశారు. ఆయనతో కలిసి పనిచేశాను. కంటెస్టెంట్ నుంచి టీమ్‌లీడర్ వరకు నా ప్రయాణం మీరంతా చూసిందే! అయితే జబర్దస్త్‌లో కొత్తగా పిల్లలతో కామెడీ చేయించడం మొదలు పెట్టాను. దేశ, విదేశాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాను. ఇదంతా నా శ్రమను గుర్తించి, నాకు అవకాశం ఇచ్చిన వారి వల్లే సాధ్యమైంది. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను.

### అమ్మ కోరిక..

జబర్దస్త్ సక్సెస్‌తో సినిమాల్లోనూ చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. మా అమ్మకు మాత్రం నేను హీరో అవ్వాలని ఉండేది. నావరకైతే సినిమాల్లో రాణిస్తే చాలు అనుకునేవాణ్ని. నాకు కథలు రాయడం, చెప్పడం, ఒక అంశాన్ని కొత్తగా ప్రజెంట్ చేయడం బాగా ఇష్టం. అందులో భాగంగానే 'కేసీఆర్' కథను అనుకున్నా. నా భార్య సుజాత ప్రోత్సాహంతో ఆ కథ ముందుకు వెళ్లింది. ఇది సినిమాగా రూపొందడానికి ఎందరో సహకరించారు. తనికెళ్ల భరణి గారు.. నా గురించి తెలిసి, ఒక్క రూపాయి తీసుకోకుండా నటించారు. స్క్రిప్ట్ విషయంలోనూ సహకారం అందించారు. ధన్‌రాజ్ అన్న చాలా సాయం చేశారు. మైమ్ మధు, తాగుబోతు రమేశ్, జోర్దార్ సుజాత, జబర్దస్త్ మిత్రులు ఇలా ఎందరో వెన్నుతట్టి నన్ను ప్రోత్సహించారు. సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్టు సత్యకృష్ణగారి కూతురు అనన్య కృష్ణన్ ఈ సినిమాలో హీరోయిన్. నేను వెళ్లి వారికి కథ చెప్పగానే వెంటనే ఒకే అన్నారు. లంబాడా ఆడబిడ్డలు ఎలా ఉంటారు, వారి మాట విధానం, ప్రవర్తన, సంప్రదాయాలు అన్నీ తను మాతోపాటు వచ్చి తెలుసుకుంది. ఇలా వీళ్లంతా కథను నమ్మి వచ్చారు.

### కేసీఆర్‌కు వీరాభిమాని..

కేసీఆర్ అనే పదం.. స్వరాష్ట్రాన్ని కాంక్షించిన ప్రతి తెలంగాణ వ్యక్తి గుండెలో నిలిచిపోయింది. రాష్ట్ర సాధనకు ముఖ్యకారణం ఆయన. అంతేకాదు 'మాది తెలంగాణ' అని రొమ్ము విరుచుకొని చెప్పుకొనేలా రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టారు. అటువంటి గొప్ప వ్యక్తికి.. ఈ సినిమాలోని 'ఛోటా కేసీఆర్' వీరాభిమాని. ఈ చోటా కేసీఆర్ అల్లరి చేస్తాడు, నవ్విస్తాడు, కవ్విస్తాడు, ఏడ్పిస్తాడు! మొదట నేను ఈ కథ పట్టుకొని చాలామంది చుట్టూ తిరిగాను. కొందరికి నచ్చలేదు. ఈ ప్రయాణంలో నేను మాత్రమే దీన్ని చేయగలను అనిపించింది. అలా ఈ సినిమా పట్టాలెక్కింది. 'గరుడవేగ' అంజిగారు ఈ సినిమాకు దర్శకత్వం, సినిమాటోగ్రఫీ చేశారు. వారి సహకారం మర్చిపోలేనిది. ఈ సినిమాలో మా కథే హీరో! ఇందులో లంబాడాల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, భావోద్వేగాలు అన్నీ ఉన్నాయి.

**ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంతోపాటు అవార్డులూ గెలుచుకుంటుందని నమ్ముతున్నా!**

### అప్పుడే పిలుస్తారని అనుకోలేదు..



మొదటిసారి కేసీఆర్ సార్‌ను కలిసినప్పుడు నాకు కలిగిన అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విడుదలై, విజయవంతం అయ్యాక సార్ నుంచి పిలుపు వస్తుందనుకున్నా! కానీ.. ఈ సినిమాలో 'పదగతులు స్వర జతులు' అనే పాట విని ఆయన నన్ను పిలవడం ఆశ్చర్యం, ఆనందం కలిగించాయి. ఆ పాటలో కొన్ని పదాలను ఆయనే రీ కన్‌స్ట్రక్షన్ చేసి, మళ్లీ రాయించడం నాకు చాలా గొప్పగా అనిపించింది. ఆయనొక విజ్ఞాన గని. సార్‌ను చూస్తేనే ఒక ధైర్యం వచ్చింది. 'కేసీఆర్' అనే టైటిల్ ఎందుకు పెట్టాల్సి వచ్చిందంటే.. నేను తీస్తున్నది ఒక చిన్న సినిమా. కానీ, నా సినిమా ప్రత్యేకంగా ఉండాలని, అది ఒక కోహినూర్ వజ్రంలా అందరికీ గుర్తుండిపోవాలనే ఆశతో.. తెలంగాణ సాధకుడు కేసీఆర్ గారి పేరు కలిసి వచ్చేలా 'కేశవ చంద్ర రమావత్' అనే టైటిల్ పెట్టా. 'కేసీఆర్' అనేది ఒక పేరు మాత్రమే కాదు. అదొక బ్రాండ్. కొన్ని పేర్లు ప్రపంచాన్నే కుదిపేశాయి. వాటిల్లో ఒకటి కేసీఆర్. ఒక ఎన్టీఆర్, ఒక ఎంజీఆర్, ఒక ఏఎన్నార్.. ఒక కేసీఆర్. ఈ లోకల్ బ్రాండ్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఈ మూడు అక్షరాలు చాలా పవర్ ఫుల్.

### మొత్తం మార్చేసింది..

నాకు అస్సలు ఇష్టంలేని పదం పెండ్లి. అలాంటిది సూజాత పరిచయంతో నా ఆలోచన్నీ మారిపోయాయి. అనుకోకుండా ఆమెతో పరిచయం, ప్రేమ, పెండ్లి అన్నీ మధురానుభూతులు. తను ఇప్పుడొక మంచి జీవిత భాగస్వామి. హెచ్ఎంటీవీలో ఆమె పని చేస్తున్నప్పుడు.. నన్ను ఇంటర్వ్యూకు పిలిచింది. అప్పుడు మా ఇద్దరి మధ్యా చిగురించిన స్నేహం.. అందమైన జీవితంగా రూపుదిద్దుకుంది. మాకు ఓ కూతురు. తన పేరు ఖ్యాతిక.

# నిప్పుకు చెద పట్టదు



తెలంగాణ ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూడలేక, ప్రత్యేక రాష్ట్రం వస్తే తప్ప మన కష్టాలు తీరవని కేసీఆర్ భావించారు. అందుకే ఆయన ఉద్యమంలో ముందు నిలబడి, ప్రజలను భాగస్వాములను చేశారు. తద్వారా యావత్ ప్రపంచం తెలంగాణ వైపు చూసింది. తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాల మీదకి ఎత్తుకున్న మహా మనీషి కేసీఆర్. అంతటి మహా మనీషిపై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవాకులు చెవాకులు పేలుతుండటం అత్యంత ఖండనీయం. నిజానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజభోగాలు అనుభవిస్తున్న ఏ ఒక్క నాయకుడూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించలేదు. అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టి అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేసీఆర్, కేటీఆర్‌లను టార్గెట్ చేసింది. ఎందుకంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ ఆ విషయాన్ని పదే పదే గుర్తుచేస్తుండటమే కారణం. ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడంతో కేటీఆర్ ప్రజల గొంతుకగా మారి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను గుర్తుచేస్తూ 420 హామీల లిస్ట్‌ను రిలీజ్ చేయడం, ప్రభుత్వాన్ని తరచూ ప్రశ్నిస్తుండటంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యలా మారారు. అధికారంలోకి వచ్చి నెల కూడా తిరగకముందే పౌర సరఫరాల శాఖలో రూ.వెయ్యి కోట్ల కుంభకోణంతో బోణీ చేసిన కాంగ్రెస్ బాగోతాన్ని కేటీఆర్ బట్టబయలు చేశారు. అమృత్ టెండర్ల పేరిట తన బామ్మర్దికి అడ్డగోలుగా దోచిపెట్టి రూ.2 వేల కోట్ల స్కాం చేస్తే దాన్నీ బయటపెట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల కడుపు కొట్టి తమ జేబు నింపుకోవాలని చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు జరిగి నెల గడుస్తున్నా మోదీ భక్తులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించినందుకు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీల చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తున్నందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట చేస్తున్న రూ.4 వేల కోట్ల స్కామ్‌ను ప్రజల ముందు పెట్టినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. హైదరాబాద్‌కు తాగునీరు తీసుకువచ్చే ప్లాన్ పేరిట, ప్రాజెక్టు ప్లాన్ మార్చి ప్రజల సొమ్ము రూ.4 వేల కోట్లు కొట్టేయాలని చూస్తున్న రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగట్టినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. ధాన్యం కొనాలంటూ నెలరోజులుగా కల్లాల వద్ద కర్షకులు పడిగాపులు కాస్తుంటే, సమీక్ష చేసి సమస్యను పరిష్కరించే సమయం సీఎం రేవంత్‌కు లేదు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో రోగాల పాలవుతుంటే వెళ్లి పరామర్శించే తీరికా ఆయనకు లేదు. కానీ అడుగడుగునా తన అవినీతిని, ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతున్న కేటీఆర్‌ను వెంటనే ఏదో ఒక కేసులో ఇరికించి జైలు పాలు చేయాలని మాత్రం ఉత్సాహంగా ఉన్నారు. ఫార్ములా ఈ-రేస్‌లో ఎలాంటి అవినీతి జరగకపోయినా కేటీఆర్ మీద కేసు పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్ దగ్గరికి వెళ్లటానికి మాత్రం ముఖ్యమంత్రికి సమయం ఉన్నది. నాడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను తీసుకువచ్చేందుకు గాను అహర్నిశలు కృషిచేయడమే కేటీఆర్ చేసిన నేరమా? కేటీఆర్ ఒక ఉద్యమ నాయకుడు. ప్రజల పక్షాన పోరాడే తత్త్వం అతని రక్తంలోనే ఉన్నది. రేవంత్‌రెడ్డి ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టాలని చూసినా కేటీఆర్ భయపడే వ్యక్తి కాదు. నిప్పుకు చెద పట్టదనేది ఎంత నిజమో కేటీఆర్ నిజాయితీపరుడనేది కూడా అంతే నిజం.

# నిధులిచ్చేదెవరు? పంపిణీ చేసేదెలా?

అజర్‌బైజాన్‌లోని బాకులో 196 దేశాలతో కూడిన కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ (కాప్) 29వ సదస్సు ఇటీవల ప్రారంభమైన విషయం విదితమే. నవంబర్ 11న మొదలైన ఈ సదస్సు నవంబర్ 22 వరకు కొనసాగనున్నది. వాతావరణ మార్పులకు సంబంధించి పెట్టుబడుల సమీకరణే ప్రధానాంశంగా కొనసాగుతున్న ఈ సదస్సును 'ట్క్లైమేట్ ఫైనాన్స్ కాప్' అని కూడా పిలుస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీలకు పరిమితం చేయడం, న్యూ కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ ఆన్ ట్క్లైమేట్ ఫైనాన్స్ (ఎన్‌సీక్యూజీ)కు భవిష్యత్తులో అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకోవడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. అయితే, సంపన్న దేశాల వాటా పెంచాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో నిధులు సమకూర్చేదెవరు? ఆ నిధులను ఎలా పంపిణీ చేయాలి? అన్నది ఇప్పుడు అందరి మెదళ్లను తొలుస్తున్న ప్రశ్న. భూతాప సమస్యను పరిష్కరించేందుకు గానూ కర్బన ఉద్గారాలను తగ్గించి, పర్యావరణ అనుకూల ఇంధనం వైపు మళ్లడం కోసం అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు సంపన్న దేశాలు ఏటా 100 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం ఇచ్చేలా 2009లో ఒప్పందం జరిగింది. అయితే, ఆ మొత్తం ఏ మాత్రం సరిపోవడం లేదని, ఆర్థిక సాయాన్ని ఏటా 1 ట్రిలియన్ డాలర్లకు పెంచాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ఏటా 1-1.3 ట్రిలియన్ డాలర్లు లేదా 2030 నాటికి 5-6.9 ట్రిలియన్ డాలర్ల వరకు ఆర్థిక సాయం అందించాలని అరబ్ దేశాలతో పాటు ఆఫ్రికన్ గ్రూప్ దేశాలు సూచిస్తున్నాయి. కానీ, అభివృద్ధి చెందిన దేశాల వాదన మరోలా ఉన్నది. ఆయా దేశాల్లో నెలకొన్న ఆర్థికపరమైన ఇబ్బందులను అవి ఎత్తిచూపుతున్నాయి. చైనా సహా గల్ఫ్ దేశాలు కూడా ఆర్థిక సాయం చేసే దేశాల పరిధిలోకి రావాలని అభివృద్ధి చెందిన దేశాలు వాదిస్తున్నాయి. 22 వేల డాలర్ల కంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలు కూడా నిధులు ఇవ్వాలని స్విట్జర్లాండ్ కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. ఒకవేళ ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే రష్యా, సౌదీ అరేబియా, చైనా తదితర దేశాలు ఆర్థిక సాయం చేయాల్సి



ఉంటుంది. అత్యంత వేడి సంవత్సరంగా 2024 రికార్డు సృష్టించింది. ఐరోపాకు చెందిన కోపర్నికస్ ట్క్లైమేట్ చేంజ్ సర్వీస్ ఈ విషయాన్ని ధృవీకరించింది. భూతాప సమస్యలే అందుకు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ప్రకారం.. భూతాపం కారణంగా 2014-2023 మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా 2 ట్రిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లింది. 2021 గ్లోబల్ ట్క్లైమేట్ రిస్క్ సూచీ ప్రకారం.. భూతాపం వల్ల ప్రభావితమయ్యే తొలి 10 దేశాల్లో భారత్ కూడా ఒకటి. 2100 నాటికి భారత్ తన జీడీపీలో ఏటా 3-10 శాతం వరకు నష్టపోనున్నట్టు ఒక అంచనా. అంతేకాదు, వాతావరణ మార్పుల కారణంగా మన దేశంలో 2040 నాటికి పేదరికం పెరుగుదల రేటు 3.5 శాతం పెరిగే అవకాశం ఉన్నది. వాతావరణ మార్పుల కారణంగా సంభవిస్తున్న విపత్కర పరిణామాలు కండ్లముందే కనిపిస్తున్నాయి. ఈ ఏడాది తెలంగాణలో జరిగిన విధ్వంసమే అందుకు తార్కాణం. రాష్ట్రంలోని 29 జిల్లాలను వరద ప్రభావిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. తుఫాన్, వరదల వల్ల జనజీవనం స్తంభించిపోయింది. 39 మంది మరణించారు. రూ.5,400 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. వ్యక్తిగత ఆస్తులకు జరిగిన నష్టం దానికి మూడింతలు ఉండొచ్చని ఒక అంచనా. భూతాప సమస్యను ఎదుర్కొనే క్రమంలో జీ 20 సభ్య దేశాలు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల్లో సుమారు 80 శాతం ఈ దేశాల నుంచే వస్తున్నది. అ యితే, భూతాప సమస్యలను ఎదుర్కొనే క్రమంలో నిధుల సమీకరణ ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ తరుణంలో వాతావరణ మార్పులను కొట్టిపారేసే డొనాల్డ్ ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవడం ఆందోళనకరం. కాప్ 29 చర్చల సమయంలో ఒకే రకమైన ఆసక్తులున్న వివిధ దేశాలు ఒక గ్రూప్‌గా ఏర్పడి తమ వాణిని వినిపిస్తాయి. గ్రూప్ 77, చైనా, అభివృద్ధి చెందుతున్న దేశాలది ఒక సమూ హం. యురోపియన్ యూనియన్‌తో పాటు అభివృద్ధి చెందిన ఇతర దేశాలది ఒక జట్టు. అయితే, భూతాప సమస్యలను ఎదుర్కొనే విషయమై దేశాలతో పాటు పౌరులూ కీలకపాత్ర పోషించాలి. అప్పుడే భూతాప సమస్య పూర్తిగా సమసిపోతుంది.

# శీతాకాలం ఉత్సాహంగా తిందాం!

నిరుత్సాహపరిచే శీతగాలుల్లో ఉత్సాహంగా ఉండేందుకు కొన్ని ఎంపిక చేసిన ఆహారాలను తప్పక తీసుకోవాలి. చలికాలంలో ఉండే బద్ధకాన్ని వదిలించుకునేందుకు, చల్లటి వాతావరణంలో కలిగే జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉండేందుకు మీ డైట్‌లో ఈ మెనూ ఉండేలా చూసుకోండి.

### చేప కొవ్వు

కొవ్వు అధికంగా ఉండే చేపలను వారానికి ఒకసారి తప్పకుండా తినండి. వీటిలో ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు చురుకుదనాన్ని ప్రభావితం చేసే న్యూరోట్రాన్స్‌మీటర్స్ పనితీరుని మెరుగుపరుస్తాయి. కాబట్టి బద్ధకంగా, నిరుత్సాహంగా ఉండేవాళ్లు కనీసం వారానికి మూడు సార్లు చేపల కూర తింటే మంచిది.

### ఆకు కూరలు

ఆకుకూరల్లో ఉండే విటమిన్ బీ-9 (ఫోలేట్) మెదడులో సంతోషాన్ని కలిగించే సెరటోనిన్‌ని ప్రభావితం చేస్తుంది. పాలకూర, కాలే (లీఫ్ క్యాబేజ్)లతోపాటు మిగతా ఆకుకూరలు కూడా తినొచ్చు.



ఆకుకూరల్లో యాంటి ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాబట్టి అన్ని రకాల ఆకు కూరలూ తీసుకునే ప్రయత్నం చేయాలి. అస్తమా, జలుబు, దగ్గు, గొంతునొప్పి తరచుగా బాధిస్తుంటే ప్రతి రోజూ ఏదో ఒక పూట ఆకుకూర ఉండేలా చూసుకోవాలి.

### మేలుచేసే బ్యాక్టీరియా

జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పని చేయడం వల్ల సాధారణ అలర్జీలు దరిచేరవు. అంతేకాదు శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు వ్యాధినిరోధ శక్తిని పెంపొందించుకోవాలి. ఇందుకోసం జీర్ణవ్యవస్థలో మేలుచేసే బ్యాక్టీరియా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. మజ్జిగ, పెరుగు, యోగర్ట్ తీసుకుంటే మంచిది.

### పుల్లని పండ్లే మేలు

పండ్లు తింటే ఆరోగ్య మెరుగవుతుందనే అవగాహన అందరికీ ఉంది. అలాగే శీతాకాలంలో పుల్లని పండ్లు తింటే అలర్జీ (జలుబు, తుమ్ములు) వస్తుందనే అపోహ కూడా ఉంది. ఆ అలర్జీలను తగ్గించే, వ్యాధినిరోధకతను పెంచడంలో పుల్లని పండ్లకు మరేవీ సాటిరావు. పుల్లని ఫలరసాల్లో విటమిన్-సి అధికంగా ఉంటుంది. బత్తాయి, నారింజ ఫల రసాలను తరచుగా తాగుతూ ఉంటే శీతాకాలంలో బలుబు సమస్య రాదు.

### దుంపలు మరువొద్దు


ఎక్కడికి పోయినా మన మూలాలు మరచిపోవద్దని చెబుతారు. ఆరోగ్య విషయంలోనూ అంతే. దుంప(వేర్లు)ల్లో కార్బోహైడ్రేట్‌లు పుష్కలంగా ఉంటాయి. పిండి పదార్థాలతోపాటు ఫైబర్ కూడా వీటిలో ఉంటుంది. క్యారెట్, బీట్‌రూట్, ఆలుగడ్డలు, చామగడ్డలు వంటి దుంపకూరల్ని తప్పక తినాలి.

### హెర్బల్ టీ

శీతాకాలంలో వేడివేడి టీలు ఎక్కువగా తాగుతారు. పాలతో చేసిన టీ, కాఫీల కంటే హెర్బల్ టీలు తాగితే ఎక్కువ మేలు జరుగుతుంది. లెమన్ టీ, చామంతితో చేసిన టీ తాగితే ఆందోళన వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి. హెర్బల్ టీ తాగితే నాడీ వ్యవస్థ మెరుగవుతుంది. గురక సమస్య కూడా తగ్గుతుంది.

# పుట్టుకతోనే అన్న నాళం మూసుకుపోతే

పిల్లల పెంపకం



నేను ఇప్పుడు ఎనిమిదినెలల గర్భవతిని. నెలవారీ పరీక్షలన్నీ సక్రమంగానే చేయించుకున్నాను. బీపీ, షుగర్, థైరాయిడ్ లాంటి సమస్యలేవీ లేవు. ఇరవై వారాలప్పుడు చేసిన స్కాన్ బాగానే ఉంది. ఆ తర్వాత బేబీ గురించి చేసిన స్కాన్‌లో 'వాటర్ చాలా ఎక్కువై పోయింది. శిశివు పొట్ట (జీర్ణాయశయం) సరిగా కనిపించట్లేదని, బహుశా అన్ననాళ నిర్మాణం సరిగ్గా జరగకపోయి ఉండొచ్చ'ని అన్నారు. వాళ్లన్నదే నిజమైతే.. బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి వైద్యం అవసరమంవుతుంది. ఆపరేషన్ తప్పనిసరిగా చేయాలా? మీరు చెప్పే వివరాల ప్రకారం.. మీకు ఈసోఫేజీల్ అట్రేషియా (పిండస్థ దశలో అన్నవాహిక నిర్మాణం సరిగా జరగకపోవడం) ఉండి ఉండొచ్చు. పిండాభివృద్ధి దశలో అన్నవాహిక, శ్వాస నాళం ఒకే నాళం నుంచి వేరుపడి, రెండు వేర్వేరు నాళాలుగా రూపొందుతాయి. అన్నవాహిక జీర్ణాశయంతో అనుసంధానమై ఉంటుంది. శ్వాసనాళం ఊపిరితిత్తులలోకి తెరుచుకుంటుంది. పిండాభివృద్ధి జరిగేటప్పుడు ఈ చీలిక సరిగా జరగకపోతే అన్ననాళం ముందు మూసుకుపోవడం లేదా అన్నవాహిక చివరివైపు శ్వాసనాళానికి అతుక్కుని ఉండటం జరుగుతుంది. ఈసోఫేజీల్ అట్రేషియా, ట్రేకియో ఈసోఫేజీల్ ఫిస్టులా సమస్య అయి ఉండడానికి ఆస్కారముంది. ఈసోఫేజీల్ అట్రేషియా సమస్యను బిడ్డ పుట్టిన తర్వాత పరీక్షలు చేసి మాత్రమే నిర్ధారణ చేయగలం. ట్రేకియా ఈసోఫేజీల్ ఫిస్టులా, ఈసోఫేజీల్ అట్రేషియానే ఉన్నట్లయితే ఆపరేషన్ చేసి నయం చేయవచ్చు. ఇలా అనుమానం ఉన్నప్పుడు.. బిడ్డ పుట్టిన తర్వాత వెంటనే పరీక్ష చేయాలి. పాలు ఇవ్వకుండా ట్యూబ్ వేసి, ఎక్స్‌రే తీసి సమస్యను నిర్ధారించాలి. కేవలం ఈసోఫేజీల్ అట్రేషియానే అయితే ఆపరేషన్ తర్వాత పెద్దగా ఇబ్బంది ఉండదు. పెద్దయ్యాక మామూలుగా ఉంటారు. కానీ, బిడ్డకు ఈ సమస్య మాత్రమే ఉందా? దీనితోపాటు వేరే అవయవాల్లోనూ నిర్మాణ లోపం ఉందేమో పరీక్షించాలి! గుండె, కాలేయం, కిడ్నీ వంటి అవయవాల్లో ఏదైనా నిర్మాణ లోపం ఉందని ఉంటే.. జన్యు సంబంధమైన సమస్యలున్నట్లుగా అనుమానించాలి. కేవలం ఈసోఫేజీల్ అట్రేషియానే ఉండి ఉంటే ఆపరేషన్‌తో నయం చేయవచ్చు. పుట్టిన వెంటనే బిడ్డకు ఆపరేషన్ చేయగల వైద్యులు, వసతులు ఉన్న హాస్పిటల్‌లో ప్రసవం కోసం చేరడం మంచిది. అప్పటి దాకా వైద్య పరీక్షలు చేయించుకుంటూ డాక్టర్ల సలహాలు పాటించండి.

# స్పోర్ట్స్

## ఆ భారత ఆటగాడికి ఇదే ఫేర్‌వెల్ టెస్టు?



'డియర్ క్రికెట్ ఒక్క ఛాన్స్ ఇవ్వు' అంటూ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన వెటరన్ ఆటగాడు కరుణ్ నాయర్ ఏ మాత్రం ఆకట్టుకోలేకపోతున్నాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కరుణ్ నాయర్ దారుణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడిన నాయర్.. 77 పరుగులు మాత్రమే చేశాడు. ఎనిమిదేళ్ల తర్వాత భారత జట్టులోకి వచ్చిన ఈ విధర్భ ఆటగాడు.. రీ ఎంట్రీ ఇన్నింగ్స్‌లోనే డౌకటయ్యాడు. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులోనూ అదే తీరును కనబరిచాడు. ఆ మ్యాచ్‌లో భారత్ అద్భుతమైన విజయం సాధించినప్పటికి కరుణ్‌నాయర్ ఆటపై మాత్రం సర్వాత్ర విమర్శల వర్షం కురిసింది. దీంతో లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టుకు అతడిపై ఇండియన్ టీమ్ మెనెజ్‌మెంట్ వేటు వేస్తుందని అంతా భావించారు.

### ఇదే ఆఖరి ఛాన్స్.. ?

కానీ గంభీర్ అండ్ కో కరుణ్ నాయర్‌కు మరో అవకాశమిచ్చారు. లార్డ్స్ టెస్టు భారత తుది జట్టులో నాయర్‌కు తుది జట్టులో చోటు దక్కింది. కీలకమైన మూడో స్థానంలో బ్యాటింగ్ వస్తున్న నాయర్.. తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరముంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో కూడా అదే తీరును కనబరిస్తే అతడికి ఇదే ఫేర్‌వెల్ టెస్టు అయ్యే అవకాశముంది. ఎందుకంటే జట్టులో చోటు కోసం చాలా మంది ఆటగాళ్లు వేచిచూస్తున్నారు. సాయిసుదర్శన్ వంటి యువ సంచలనంపై కేవలం ఒక్క మ్యాచ్‌కే టీమ్‌మెనెజ్‌మెంట్ వేటు వేసింది. తొలి టెస్టులో మూడో స్థానంలో ఆడిన సాయిసుదర్శన్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ విఫలమయ్యాడు. దీంతో అతడిని జట్టు నుంచి తప్పించి మూడో స్థానంలో కరుణ్‌కు అవకాశమిచ్చారు. కరుణ్ కూడా ఫెయిల్ అవడంతో సుదర్శన్‌కు మరో అవకాశాన్ని ఇవ్వాలని మాజీలు అభిప్రాయపడుతున్నారు. సుదర్శన్‌తో పాటు బెంగాల్ దేశవాళీ క్రికెట్ దిగ్గజం అభిమాన్యు ఈశ్వరన్ కూడా జట్టులో చోటు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాడు.

### రంజీల్లో అదుర్స్..

భారత జట్టులోకి పునరాగమానికి ముందు దేశవాళీ క్రికెట్‌లో నాయర్ సంచలన ప్రదర్శన కనబరిచాడు. రంజీ ట్రోఫీ 2024-25లో విదర్భ ఛాంపియన్‌గా నిలవడంలో కరుణ్‌ది కీలక పాత్ర. ఈ టోర్నీలో 16 ఇన్నింగ్స్‌లలో 53.93 సగటుతో 863 పరుగులు చేసి నాలుగో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక భారత ఆటగాడిగా కరుణ్ నాయర్ కొనసాగుతున్నాడు.

## లార్డ్స్ టెస్ట్‌లో శుభ్‌మాన్ గిల్ చరిత్ర సృష్టిస్తాడా..

## మూడు ప్రపంచ రికార్డులపై ఫోకస్




భారత్, ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మూడో మ్యాచ్ ఈరోజు లార్డ్స్?లో ప్రారంభమైంది. ఇదే సమయంలో క్రికెట్ చరిత్రలో రికార్డ్ సృష్టించేందుకు భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ముందు మూడు రికార్డులు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడో మ్యాచ్ ఈ రోజు లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ మైదానంలో ఆరంభమైంది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా



ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు సిరీస్‌లో ఆధిక్యం సాధిస్తుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టులో టీమ్ ఇండియా ఓటమి చవిచూడగా, ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో అద్భుత ప్రదర్శనతో భారత్ చరిత్ర సృష్టించింది. ఇప్పుడు, లార్డ్స్‌లో శుభ్‌మాన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు విజయం కోసం పటిష్ఠంగా పోరాడుతోంది.

### 3 రికార్డులు సిద్ధం

శుభ్‌మాన్ గిల్ ఈ సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. గత మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో సహా రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు సాధించి క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. ఇప్పుడు అతని దృష్టి క్రికెట్ దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులపై ఉంది. బ్రాడ్‌మాన్ పేరిట ఉన్న మూడు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టేందుకు గిల్ సిద్ధమయ్యాడు. అయితే, ఈ రికార్డులను అధిగమించడం అంత ఈజీ కాదు. ప్రధానంగా లార్డ్స్ పిచ్ ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది.

### గిల్‌కు సవాల్

టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు (974): 1930లో ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో బ్రాడ్‌మాన్ 7 ఇన్నింగ్స్‌లలో 974 పరుగులు సాధించాడు. ఈ రికార్డును అధిగమించడానికి గిల్‌కు ఇంకా 390 పరుగులు అవసరం. ఇది దాదాపు అసాధ్యమైన లక్ష్యం. కానీ గిల్ ఫామ్‌ను బట్టి ఇది అసాధ్యమేమి కాదని చెప్పవచ్చు. కెప్టెన్‌గా టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు (810): 1936-37లో ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో బ్రాడ్‌మాన్ కెప్టెన్‌గా 810 పరుగులు సాధించాడు. ఈ రికార్డును బ్రేక్ చేయడానికి గిల్‌కు 226 పరుగులు మాత్రమే అవసరం. గిల్ నాయకత్వ సామర్థ్యం, బ్యాటింగ్ పటిమ ఈ లక్ష్యాన్ని చేరుకుంటాడనిపిస్తుంది. కెప్టెన్‌గా వేగవంతమైన 1000 టెస్ట్ పరుగులు (11 ఇన్నింగ్స్‌లు): బ్రాడ్‌మాన్ కేవలం 11 ఇన్నింగ్స్‌లలో కెప్టెన్‌గా 1000 పరుగులు సాధించాడు. ఈ రికార్డును బద్దలు కొట్టడానికి గిల్‌కు 6 ఇన్నింగ్స్‌లలో 415 పరుగులు అవసరం. గిల్ ప్రస్తుత ఫామ్‌ను బట్టి, ఈ లక్ష్యం కూడా సాధ్యమే.

### బౌలర్లకు స్వర్గం

లార్డ్స్ పిచ్ ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పిచ్ స్వింగ్, సీమ్ బౌలింగ్‌కు సహాయపడుతుంది. మ్యాచ్ సాగుతున్న కొద్దీ పిచ్ ఫ్లాట్‌గా మారుతుంది. ఇది బ్యాట్స్‌మెన్‌లకు పరుగులు సాధించే అవకాశాన్ని తగ్గిస్తుంది. ఈ విభిన్న పరిస్థితుల్లో గిల్ ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది.

# సినిమా చిత్రం

## రూ.5 లక్షల బడ్జెట్‌తో
## రూ.1 కోటి ఆదాయం







ఇలాంటి సమయంలో కేవలం రూ.5 లక్షలతో రూపొందిన ఒక పాట ఏకంగా రూ.1 కోటికి పైగా సంపాదించి పెట్టిందంటే జానపదాలకు ఉన్న క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. సినిమాలకు కోట్ల బడ్జెట్ పెట్టి రిచ్‌గా నిర్మిస్తున్నా వచ్చే ఆధాయం లక్షల్లోనే ఉంటుంది. చాలా తక్కువ సినిమాలు మాత్రమే బాక్సాఫీస్ వద్ద నిలబడుతున్నాయి, సినిమాల్లో చాలా తక్కువ శాతం హిట్‌ను అందుకుంటున్నాయి. స్టార్ హీరోల సినిమాలు సైతం వందల కోట్ల బడ్జెట్‌తో రూపొంది కనీసం పదుల కోట్ల వసూళ్లు నమోదు చేయలేక ఇబ్బందులు పడుతున్నాయి. ఇలాంటి సమయంలో కేవలం రూ.5 లక్షలతో రూపొందిన ఒక పాట ఏకంగా రూ.1 కోటికి పైగా సంపాదించి పెట్టిందంటే జానపదాలకు ఉన్న క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. జనాలకు నచ్చితే ఏ స్థాయికి తీసుకు వెళ్తారు అనేది కూడా దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఈ మధ్య కాలంలో యూట్యూబ్‌లో తెలంగాణ జానపదాలకు మంచి డిమాండ్ ఉంటుంది. లక్షల మంది చూస్తున్న పాటలను జనాలకు అందించేందుకు ఎంతో మంది ఔత్సాహికులు ముందుకు వస్తున్నారు. గత నాలుగు ఐదు సంవత్సరాల్లో పెద్ద ఎత్తున యూట్యూబ్ ద్వారా జానపద గీతాలు రావడం, వాటికి పదుల లక్షల వ్యూస్ రావడం మనం చూస్తూనే ఉన్నాం. లవ్ సాంగ్స్, లవ్ ఫెయిల్యూర్ సాంగ్స్, అమ్మ పాటలు, పల్లె పాటలు ఇలా రకరకాలుగా పాటలు వస్తున్నాయి. ఆ మధ్య బుల్లెట్ బండి పాట ఏ స్థాయిలో పాపులర్ అయిందో తెలిసిందే. ఆ తర్వాత పల్సర్ బండి పాట, ఓ పిలగ వెంకటేశు ఇలా ఎన్నో పాటలు యూట్యూబ్‌లో భారీ ఎత్తున విజయాన్ని సొంతం చేసుకున్నాయి. గత రెండు మూడు నెలలుగా యూట్యూబ్‌లోనే కాకుండా ఎక్కడ చూసినా కనిపిస్తున్న పాట రాను బొంబాయ్ కి రాను. ఈ పాట ప్రతి పెళ్లిలో, ప్రతి ఈవెంట్‌లో సందడి చేస్తూనే ఉంది. ఏకంగా బాలీవుడ్ పాపులర్ టీవీ షోలో కూడా ఈ పాటను ప్లే చేసి సెలబ్రిటీలు డాన్స్ చేయడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాను బొంబాయ్ కి రాను పాట తెగ వైరల్ అయింది. దాంతో యూట్యూబ్‌లో ఈ పాట ఏకంగా 400 మిలియన్‌ల వ్యూస్‌ను రాబట్టింది. ఈ పాటను పాడింది రాము రాథోడ్. ఈ పాటలో డాన్స్ చేసింది కూడా రాము రాథోడ్. అతడితో పాటు లిఖిత ఈ పాటలో కనిపించింది. ఇద్దరి డాన్స్‌కి ప్రతి ఒక్కరూ ఫిదా కావడంతో ఇంతటి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో యూట్యూబ్‌లో ఈ స్థాయి వ్యూస్‌ను సొంతం చేసుకున్న తెలుగు పాటగా రాను బొంబాయికి రాను నిలిచింది. ఏకంగా 40 కోట్ల వ్యూస్‌ను సొంతం చేసుకున్న ఈ పాటను కేవలం ఒక్క రోజులో అది కూడా రూ.5 లక్షల బడ్జెట్‌తో రూపొందించినట్లుగా సింగర్ కమ్ డాన్సర్ రాము రాథోడ్ చెప్పుకొచ్చాడు. ఆ పాటతో ఇద్దరికీ మంచి పేరు వచ్చింది. అంతే కాకుండా పాటతో యూట్యూబ్ ద్వారా దాదాపుగా రూ.కోటి ఆదాయం వచ్చినట్లు రాము రాథోడ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. లక్షలు ఖర్చు చేసి ట్యూన్ చేసి, కోట్లు ఖర్చు చేసి తీసిన పాటలకు వచ్చే ఆదాయం లక్షల్లోనే ఉంటుంది. కానీ 5 లక్షలతో తీసిన పాటకు రూ.కోటి రావడం అంటే ఖచ్చితంగా మామూలు విషయం కాదు. ముందు ముందు ఈ పాట వెయ్యి మిలియన్‌లను చేరినా ఆశ్చర్యం లేదని యూట్యూబ్ పరిశీలకులు అంటున్నారు.

## సూపర్ హిట్ ఫ్రాంచైజీ హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!



డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలీవుడ్‌లో హిట్ సినిమాల ఫ్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ఫ్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ఫ్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ఫ్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. %ూశ్రీంశీ =ఝు% - ప్రభాస్, రణ్వీర్ అలా చేయరని అనుకుంటున్నా- ఎందుకంటే? డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. %ూశ్రీంశీ =ఝు% - ఆ సర్జరీతో ఫేస్ మారుతుందని భయపడుతున్న యంగ్ హీరో డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝు% - ఏజ్ 20 - ఇంకా ఒక్క సినిమా రాలేదు.. అప్పుడే 8 ఆఫర్లు! వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్‌ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com